


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | శనివార 27-05-2023 | సంపుటి : 04 | సంచిక : 236 | పేజీలు : 8 | వెల : రూ 3-00

# మరోమారు మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు

**పేదలకు పెద్ద ఎత్తున పట్టాలు ఇస్తుంటే కోర్టులకు వెళ్లారు**

**ఇక అమరావతి అందరి అమరావతి అన్న సిఎం జగన్**

**51,392 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ**





అమరావతి,మే26:ఎన్నికల వస్తున్న టైంలో చంద్రబాబు మరోసారి మోసం చేయడానికి వస్తారని సీఎం జగన్ ప్రజలను హెచ్చరించారు. గతంలో ఎప్పుడూ మంచి చేయని చంద్రబాబు మరిన్ని హామీలు ఇస్తాడన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క సెంటు భూమి కూడా పేదలకు ఇవ్వలేదన్నారు. గతంలో కూడా భారీ హామీలు ఇచ్చి అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారని ధ్వజమెత్తారు. కొంత సంక్షేమం చేయాలన్న ఆలోచన గతంలో ఏ పాలకులకు రాలేదని సీఎం జగన్ అన్నారు. గతానికి నేటికీ మధ్య తేడాను గ్వనించాలన్నారు. 'నవవిరత్నాలు-విపేదలందరికీ ఇళ్లు' పథకం పేరుతో పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూనుకుంది. ఈ మేరకు అమరావతి వేదికగా ఏర్పాటు చేసిన సభలో శుక్రవారం ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రసంగించారు. రూ. 7లక్షల నుంచి రూ. 10 లక్షలు విలువ చేసే ఇంటిస్థలాలను పేద ప్రజలకు ఇస్తున్నాం. ఇవి ఇళ్ల పట్టాలు మాత్రమే కాదు.. సామాజిక న్యాయ పత్రాలు. అమరావతి ఇక నుంచి సామాజిక అమరావతి, అందరి అమరావతి అవుతుందన్నారు. అమరావతిలోని ఆర్-5జోన్‌లో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. తుళ్లూరు మండలం వెంకటాయవిపాలెం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై నుంచి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తారు. అక్కడే నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా లబ్ధిదారులకు అందజేస్తారు. సీఆర్డీఏ పరిధిలోని నిడమర్రు, కృష్ణరాయపాలెం, నవులూరు, ఐనవోలు, మందడం, కురగల్లు, యర్రబాలెం, పిచ్చుకలపాలెం, బోరుపాలెం, నెక్కల్లు, అనంతవరంలో 51,392 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నారు. ఈ లబ్ధిదారులంతా ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందినవారు. వీరికి ఒక్కొక్కరికి సెంటు స్థలాన్ని ఇంటి కోసం అందిస్తోంది ప్రభుత్వం. మొత్తం 25 లేఅవుట్లలో ప్లాట్లు కేటాయించిందిఈ సందర్భంగా మాట్లాడి సీఎం జగన్... ఇళ్ల స్థలాల కోసం చాలా పోరాటాలు జరిగాయి. ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని సుదీర్ఘ న్యాయపోరాటం చేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లి యాభై వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తున్న అద్భుతం అమరావతిలో చూస్తున్నాం. ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వం అంటుంటే రాక్షసులు సుప్రీం కోర్టుకు వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇలాంటి ఘటన ఎక్కడా జరిగి ఉండదు. 50,793 మందికి ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేన చేసి ఇస్తున్న అవకాశం కల్పించిన దేవుడికి ఎప్పుడూ రుణపడే ఉంటాను. ఈ ప్రాంతంలో గజం కనీసం 15 నుంచి 20 వేలు ఉంటుదట. అంటే ఏడు లక్షల నుంచి పది లక్షలు విలువ చేసే స్థలం పేదల పేరు మీద రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఇది వాళ్లకు ఇస్తున్నవి హక్కులు మాత్రమే కాదు... సామాజిక న్యాయపత్రాలు కూడా ఇస్తున్నాం. ఇకపై ఇదే అమరావతి సామాజిక అమరావతి అవుతుంది. మన అందరి అమరావతి అవుతుందని జగన్ అన్నారు.


# ఢిల్లీ చేరుకున్న సిఎం జగన్

**నేడు నీతి ఆయోగ్ సమవేశానికి హాజరు**



న్యూఢిల్లీ,మే26(:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఢిల్లీకి చేరుకున్నారు. శనివారం జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొంటారు. అలాగే వివిధ శాఖల మంత్రులను కలుస్తారు. అతను గతంలో జగన్ ఢిల్లీకి వెళ్లినా.. ఈసారి పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నీతి ఆయోగ్ సమావేశంలో కీలక అంశాలపై ముఖ్యమంత్రి జగన్ ప్రస్తావించే అవకాశం ఉంది. ఏపీకి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ గురించి జగన్ మాట్లాడనున్నట్లు సమాచారం. ఇప్పటికే నీతి ఆయోగ్ సమావేశంలో మాట్లాడే అంశాలపై జగన్ అధికారులతో చర్చించారు. అలాగే ఏపీ సాధించిన ప్రగతిపై ముఖ్యమంత్రి ప్రస్తావించనున్నారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే ఏపీలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. వ్యూహ ప్రతి వ్యూహాలతో రాజకీయం వేడెక్కుతోంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహాలకు పదును పెట్టారు. వైసీపీని గద్దె దించడమే తమ లక్ష్యమని.. దాని కోసం ఏం చేయాలో.. అది చేస్తామని ప్రకటిస్తున్నారు. ఇలాంటి సమయంలో సీఎం జగన్ ఢిల్లీకి వెళ్లనున్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనడమే కాకుండా.. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యే అవకాశం ఉంది. దీంతో జగన్ ఢిల్లీ టూర్ పొలిటికల్ శ్రేణుల్లతో ఉత్కంఠగా మారింది.

# పార్లమెంట్ ప్రారంభోత్సవం యధాతథం



**విచారణకు తిరస్కరించిన సుప్రీం కోర్టు**

**ఇందులో విచారణాంశం లేదని వ్యాఖ్య**

**పిల్ వేసినందుకు అసహనం వ్యక్తం చేసిన సుప్రీం**

**యధావిధిగా ప్రారంభోత్సవ ఏర్పాట్లలో స్పీకర్ కార్యాలయం**

**పలువురు ప్రముఖుల సమక్షంలో పూజలు, ఇతరకార్యక్రమలు**

న్యూఢిల్లీ,మే26: కొత్త పార్లమెంట్‌ని ప్రధాని మోదీ ప్రారం భించడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ని సుప్రీం కోర్టు తిరస్కరించింది. పార్లమెంట్‌ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిం చాలని డిమాండ్ చేస్తూ ఓ లాయర్ పిటిషన్ వేశారు. పిటిషన్ల లిస్ట్‌లో ఇది ఉన్నప్పటికీ...సర్వోన్నత న్యాయస్థానం విచారణకు అంగీకరిఒచలేదు. పైగా...ఇలాంటి పిటిషన్ వేసినందుకు అసహనం వ్యక్తం చేసిం ది. 'ఇలాంటి పిటిషన్ వేసినందుకు మేమెందుకు మీకు ఫైన్ వేయకూడదు..'? అని వ్యాఖ్యా నించింది. విచారణ సమయంలో ధర్మాసనం అసహనానికి గురైంది. ఈ విషయంలో జోక్యం చేసుకోమని తేల్చి చెప్పింది. ఇది సుప్రీంకోర్టు కలగజేసు కోవాల్సిన విషయం కాదని స్పష్టం చేసింది. రాజ్యాంగప్రకారం అధినేత రాష్ట్రపతి అవుతారు. అదే పరిపాలనా పరమైన విషయాల్లోకి వస్తే వాటికి చీఫ్ ప్రధాని మాత్రమే అవుతారు. ఇందులో విచారించాల్సి నంత విషయం ఏమీ కనిపించడం లేదు. అందుకే పిటిషన్‌ని తిరస్కరి స్తున్నాం అని సుప్రీంకోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు వ్యాఖ్యల తరవాత పిటిషనర్ తన పిటిషన్‌ని విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. అయితే.. సొలిసిటర్ జనరల్ మాత్రం దీనిపై పెద్దగా ఆసక్తి చూపలేదు. ఇప్పుడు పిటిషన్‌ని విత్‌డ్రా చేసుకుంటే...మళ్లీ హైకోర్టుకి వెళ్తారని అన్నారు. 'హైకోర్టుకి వెళ్లి మళ్లీ ఇదే పిటిషన్ వేస్తారా..?' అని ప్రశ్నిం చారు. అందుకు పిటిషనర్ 'లేదు' అని సమాధానమిచ్చారు. ఆ తరవాతే పిటిషన్ విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతినిచ్చారు. కొత్త పార్లమెంట్‌ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించాలని ఓ న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పార్లమెంట్‌లో రాష్ట్రపతికి తగిన గౌరవం కల్పించాలని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతిని ఆహ్వానించకుండా లోక్‌సభ సెక్రటేరియట్ రాజ్యాంగ విలువల్ని కించపరిచారని ఆరోపిం చారు. లాయర్ జయసుకీన్ ఈ పిటిషన్ వేశారు. ఇప్పటికే 19 పార్టీలు తాము హాజరు కావడం లేదని లేఖ రాశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేత మాత్రమే పార్లమెంట్‌ని ప్రారంభింప చేయించాలని డిమాండ్ చేశాయి. కానీ...బీజేపీ మాత్రం దీనిపై గట్టిగానే వాదిస్తోంది. అనవసరంగా రాజకీయం చేస్తున్నారని మండి పడుతోంది. అసోం ముఖ్యమంత్రి ప్రతిదీ రాజకీయం చేస్తారా అంటూ అసహనం వ్యక్తం చేశారు. వరుస ట్వీట్‌లతో ఫైర్ అయ్యారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్నీ బైకాట్ చేస్తారా అని ప్రశ్నించారు. ప్రారంభోత్సవాన్ని బైకాట్ చేశాయి. రేపు అయోధ్యలోని రామ మందిర నిర్మాణ ప్రారంభోత్సవాన్నీ బైకాట్ చేస్తారా..అని అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ ప్రశ్నించారు. ఇదిలా వుంటే భారతదేశ నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పీకర్ ఓం బిర్లా ఈనెల 28వ తేదీన ప్రారంభించనున్నారు.

# 3న హైదరాబాద్‌లో వైసిపి ఐటి విభాగం సదస్సు

**ఐటి ప్రొఫెషనల్స్‌తో భేటీ కానున్న నేతలు**

అమరావతి,మే26(ఆర్‌ఎన్ఎ): వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జూన్ 3వ తేదీ హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్‌తో ఒక భారీ సదస్సును నిర్వహిస్తోంది. హైటెక్ సిటీలోని బుట్టా కన్వెన్షన్ హాలులో ఉదయం 10 గంటలకు ఈ సదస్సు ప్రారంభమవుతుంది. ఈ సదస్సుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి.ఈ సమావేశానికి హైదరాబాద్ నగరంతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఐటీ ఉద్యోగులను పెద్ద సంఖ్యలో ఆహ్వానిస్తున్నారు. వైస్సార్‌సీపీ ఐటీ విభాగం అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి పోసింరెడ్డి అధ్యక్షతన ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో వైస్సార్‌సీపీ పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన వ్యూహం గురించి, ఐటీ ఉద్యోగుల సమస్యలపైన సమగ్రంగా చర్చిస్తారు. ఈ సదస్సుకు వైస్సార్‌సీపీని అభిమానించే ఐటీ ఉద్యోగులందరూ తప్పకుండా హాజరై సదస్సును విజయవంతం చేయాలని సునీల్ కుమార్ రెడ్డి కోరారు. సదస్సుకు హాజరు కాదలచినవారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# బిఆర్ఎస్ రాకున్నా పార్లమెంట్ ప్రారంభోత్సవం ఆగదు

**దేనికి రాకుండా కూర్చుంటున్న కెసిఆర్**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,మే26(ఆర్‌ఎన్ఎ): సచివాలయం ప్రారంభోత్సవానికి గవర్నర్‌ను ఎందుకు ఆహ్వానించలేదో చెప్పాలని సీఎం కేసీఆర్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ రాకపోతే పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం ఆగిపోతోందా? అని ప్రశ్నించారు. ట్విన్ టవర్స్




శిలాఫలకంపై స్థానిక ఎంపీనైన తన పేరు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌తో నీతులు చెప్పించుకునే పరిస్థితుల్లో బీజేపీ లేదన్నారు. పార్లమెంట్ నూతన భవనం ప్రారంభోత్సవంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్రం నిర్వహించే సమావేశాలకు సీఎం కేసీఆర్ హాజరుకాకపోవటం బాధ్యతారాహిత్యమన్నారు. రేపటి నీతీ ఆయోగ్ సమావేశానికి దూరంగా ఉండటం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. సీఎం కేసీఆర్ వైఖరి కారణంగా పోరాడి సాధించుకున్న తెలంగాణ నష్టపోతోందన్నారు. ప్రధానమంత్రి అధికారిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రాకపోవడం సిగ్గుచేటన్నారు. మహారాష్ట్రకు వెళ్ళటానికి తీరిక ఉంది కానీ.. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జయంతికి పూలమాల వేయటానికి కేసీఆర్‌కు తీరికలేదా అని ప్రశ్నించారు.

# సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన పరిశీలకులు**



విజయవాడ,మే26 :యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యుపిఎస్‌సి) ఈనెల 28వ తేది ఆదివారం నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్ష కేంద్రాలను సిద్దంగా ఉంచాలని పరీక్షల పరిశీలకులు యం.వి శేషగిరిబాబు అన్నారు. సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పరీక్షల పరిశీలకులు యం.వి. శేషగిరిబాబు ఆయా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ ఆఫీసర్లు, సహాయ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యం.వి. శేషగిరిబాబు మాట్లాడుతూ ఈనెల 28వ తేది ఆదివారం నిర్వహించే యుపిఎస్‌సి ప్రిలిమినరీ పరీక్షకు 12,359 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు, పేపర్-1 పరీక్షను, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 4:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించడం జరగుతుందన్నారు. జిల్లాలో నిర్వహించే ఈ పరీక్షలకు నగరంలో 29 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి 1,174 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు. పటమట కెబిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాసే 55 మంది విభిన్నప్రతిభావంతుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు 29 మంది వెన్యూ సూపర్‌వైజర్లతో పాటు 29 మంది లైజన్ ఆఫీసర్లు, 85 మంది అసిస్టెంట్ సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందన్నారు.

పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన త్రాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను ఒక రోజు ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, క్యాలిక్‌లేటర్లు, మొబైల్‌ఫోన్లు, తీసుకురాకుడదన్నారు. ప్రతి కేంద్రంలోను పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.

# సీఆర్‌డీఏ పరిధిలో ఇళ్ళ పట్టాల పంపిణీ

**ముఖ్యమంత్రి పేదలకు ఇచ్చిన గౌరవం..**

**జిల్లాకు చెందిన 27,031 మందికి ఇళ్ళ పట్టాల మంజూరు..**

విజయవాడ,మే26(ఆర్‌ఎన్ఎ):సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతి ప్రాంతంలో ఇళ్ళపట్టాలను పంపిణీ చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అపూర్వమైన గౌరవం ఇవ్వడం చారిత్రాత్మకమైన సంఘటనగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు.సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతిలో ఆర్ 5 జోన్ నందు పేదలకు మంజూరైనా ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీను శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుళ్ళూరు మండలం వెంకట పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఆర్‌డీఏ ప్రాంతంలో పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేసి పట్టాలను పంపిణీ చేయడం భవిష్యత్‌లో చారిత్రాత్మకమైన నిర్ణయంగా నిలిచిపోతుందన్నారు. సీఆర్‌డీఏ పరిధిలోని ఆర్ 5 జోన్ నందు 14 లేఅవుట్లలో ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 27,031 మంది మహిళల పేరున పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో బిసి వర్గానికి చెందిన 14,710, ఎస్సీ వర్గానికి చెందిన 2,334, ఎస్టీ వర్గాలకు చెందిన 409 మంది, ఇతర వర్గాలకు చెందిన 9,558 మంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో పేద మహిళల పేరున లక్షలాది రూపాయల విలువ గల భూములలో ఇళ్ళ పట్టాలను కేటాయించడం సాధారణమైన విషయం కాదన్నారు. పేదలకు మంజూరు చేసిన లేఅవుట్ల వద్దకు వారం రోజులలో లబ్దిదారులను తీసుకుని వెళ్ళి ఆ ప్రాంతంలోనే జియో ట్యాగింగ్ చేసి పట్టాలను అందజేసి లబ్దిదారుల నుండి ఆప్షన్ తీసుకోనున్నామన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పట్టాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన పేద మహిళల ముఖాలలో సంతోషం వెల్లివిరిసిందని ఇంతటి ప్రాముఖ్యమైన ప్రాంతంలో సొంత ఇళ్ళు నిర్మించుకుంటున్నామనే భావనతో ఒకింత విస్మయాన్ని లబ్దిదారులు ఒకరికొకరు ఆనందాన్ని పంచుకుంటున్నారన్నారు.

# సంపాదకీయం

శనివారం 27-05-2023

## 2వేల ఉపసంహరణతో బ్లాక్ మనీ వచ్చేనా

గత శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండోసారి భారత ప్రజలకు పిడుగులాంటి వార్తను విడుదల చేసింది. ఇప్పటివరకు చలామణిలో ఉన్న 2000 రూపాయల నోటును ఉపసంహరిస్తూ నిర్ణయం తీసుకుంది. వీటిని మే 23 నుంచి సెప్టెంబర్ 30 తేదీలోపు బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం కల్పించింది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2016 లో చేసిన నోట్ల రద్దు ప్రకటన భారత ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది. చలామణిలో ఉన్న 500 , 1000 రూపాయల నోట్లను అకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు మోడీ ప్రకటించి వాటి స్థానంలో కొత్త 500 , 2000 రూపాయల నోట్లను తీసుకొచ్చారు. ఇప్పుడు 2000 రూపాయల నోట్లను చెలామణీ నుండి ఉపసంహరిస్తున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం దేశం మొత్తంలో చలామణిలో ఉన్న 3.62 లక్షల కోట్ల విలువైన ?2,000 నోట్లలో 80% వరకు అతి కొద్ది మంది చేతుల్లో ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అందులో అధిక భాగం అక్రమ లావాదేవీలకు ఉపయోగ పడుతున్నాయని గుర్తించారు. నిజానికి నోట్ల రద్దు తర్వాత ప్రధాని చెప్పినట్టుగా డిజిటల్ లావాదేవీలు గనుక పెరిగితే వాస్తవంలో కాగితపు కరెన్సీ చలామణి తగ్గిపోవాలి. 2016లో పెద్ద నోట్ల రద్దు జరిగేనాటికి చెలామణిలో ఉన్న కరెన్సీ నోట్ల విలువ 17.74 లక్షల కోట్లు. కాగా, 2022 డిసెంబర్ 23 నాటికి రిజర్వ్ బ్యాంక్ లెక్కల ప్రకారం ఈ మొత్తం 32.42 లక్షలు కోట్ల రూపాయలకు పెరిగింది. అంటే, కాగితపు కరెన్సీ స్థానంలో డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టిన లక్ష్యం సంపూర్ణంగా వైఫల్యం చెందింది. పైగా ఈ కాలంలోనే కాగితం కరెన్సీ చలామణి రెట్టింపు అయింది .క్రెడిట్ డెబిట్ కార్డుల చెల్లింపులు, ఆన్లైన్ రూపంలో లావాదేవీలు కూడా భారీగానే పెరిగాయి. 2000 నోట్లు ఇప్పుడు పెద్దగా సామాన్య ప్రజల చేతుల్లో కనిపించడం లేదు. పెద్ద నోట్లు నేడు బడా బాబులకు, అవినీతి రాజకీయ నేతలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల అవసరాల కోసం, నల్ల డబ్బు రూపంలో అండర్ గ్రౌండ్‌కి ఎప్పుడో చేరిపోయింది. అంటే కాగితం కరెన్సీ చలామణిలో అధిక భాగం ఈ పెద్ద మనుషుల వద్ద నల్లధనం రూపంలో, లెక్కకు అందకుండా ఉంది అని అర్థం చేసుకోవాలి. కానీ, సామాన్య జనం చెల్లింపులు మాత్రం పారదర్శకంగా నేడు డిజిటల్ ఎకానమీ రూపంలో కనపడుతున్నాయి. ప్రభుత్వం ఆదాయపు లెక్కలకు అందుబాటులో నమోదు అవుతున్నాయి.గతంలో యూపీ ఎన్నికల వేళ హడావుడిగా పెద్ద నోట్లను రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వం కర్ణాటక ఎన్నికల్లో ఓటమి తర్వాత మరో ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరగనుండగా 2000 రూపాయల నోటును వెనక్కి తీసుకుంది. కేవలం సంపన్నుల ప్రయోజనం కోసమే ఈ నోట్లను ఇంత కాలం ఇలా చెలామణిలో ఉంచారు అన్నది వాస్తవంగా విమర్శకులు భావిస్తున్నారు. 2016 లో రద్దు చేసిన నోట్లు 99.3% బ్యాంకులకు చేరాయి. అంటే ప్రత్యక్షంగా నల్లధనం అనేది లేదని తేలింది. ఇప్పుడు నల్లధనం తగ్గే అవకాశాలు భవిష్యత్తులో కూడా ఏమీ ఉండవు. ఇప్పటివరకు చెప్పిన ఏ ఒక్క లక్ష్యాన్ని సాధించుకోలేకపోగా భారత ఆర్థిక వ్యవస్థని అధోగతి పాలు చేయకతప్పదు. ఆరేళ్ల క్రితం పెద్ద నోట్ట రద్దుతో ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, దేశ వ్యాపారాన్ని అస్తవ్యస్తం చేయడంతో, ఆర్థిక వ్యవస్థకు తగిలిన దెబ్బ సామాన్యమైంది కాదు.2015-16 ఆర్థిక సంవత్సరంలో నమోదైన జీడీపీలో (8.2శాతం) వృద్ధి రేటును మళ్ళీ ఇప్పటి వరకు దేశం సాధించలేకపోయింది. మన దేశంలో నోటు రద్దయిన వెంటనే వరుసగా 2016-17లో (7.1శాతం ), 2017-18లో (6.7శాతం), 2018- 19లో (6.1శాతం) అంటే మూడేళ్లలోనే 6.1 శాతానికి దిగజారిపోయింది. అప్పట్లో పూర్తిగా మూతపడిన చిన్న మధ్య తరహా వ్యాపారాలు మళ్లీ తెరుచుకోలేదు. పెద్ద నోట్లు ఇబ్బడిముబ్బడిగా డిపాజిట్ కావడంతో బ్యాంకులు రుణ వితరణను పెంచాయి. దీనితో మొండి బకాయిల్ని 2016 మార్చిలో (7.6శాతం), 2017 మార్చిలో (9.6శాతం) 2018 మార్చిలో (11.2 శాతం) పోగు చేసుకున్నాయి.దేశంలోనే మొత్తం వాణిజ్య బ్యాంకుల స్థూల ఎన్‌పీఏలు రెండేళ్లలో 7.5శాతం నుంచి 11.2 శాతానికి రికార్డు స్థాయికి పెరిగిపోయాయి. వాటన్నింటి ప్రభావంతో రూపాయి విలువ నిలువునా కుప్పకూలిపోయింది. ఈ రూపాయి విలువ క్షీణత 2016 అక్టోబర్‌లో 66.5 నుండి 2018 అక్టోబర్ లో 74.5 శాతం (-12శాతం), 2023లో (-24.3 శాతం) వరకు క్షీణత కొనసాగింది. దీంతో ధరలు పెరిగాయి. రెండేళ్లలో రూపాయి విలువ 12 శాతం పతనమైంది. ఇప్పుడీ రెండు వేల నోట్ల ఉపసంహరణ కూడా సామాన్య ప్రజల రాబడిని, వ్యాపారాన్ని, మొత్తంగా ఆర్థిక వ్యవస్థనీ దెబ్బ తీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రకంపనల సూచనలు ఆ రోజు రాత్రే విదేశీ మార్కెట్లలో కనిపించాయి.

# కరోనాను మించిన ఉపద్రవం రానుందా?

**ఇప్పటి నుంచే ప్రభుత్వాలు అప్రమత్తం కావాలి**

**గత సంక్షోభంపై అధ్యయనం జరగాలి**

**ప్రజల జీవన స్థితిగతులపై పరిశీలన చేయాలి**

న్యూఢిల్లీ,మే26: ప్రపంచం మరో ఉపద్రవం ముగింట ఉందని ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ చేసిన హెచ్చరికలతో ప్రభుత్వాలు అప్రమత్తం కావాలి. ఇప్పటికే కరోనాతో ఎంతో నష్టపోయాం. సామాన్యులు నేటికీ కోలుకోవడం లేదు. దేశంతో పాటు, ఆయా రాష్ట్రాల పాలకులు ఎవరి పరిధిలో వారు కరోనా లెక్కలపై కాకిలెక్కలుచెప్పి తప్పించుకున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన లెక్కలతో పొంతన కుదరడం లేదు. నిజానికి ఈ సంక్షభంలో లక్షలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ లెక్కలు చెప్పడానికి కూడా ప్రభుత్వాలు నిజాయితీ చూపడం లేదు. కరోనా దెబ్బకారణంగగా అనేక రంగాల ప్రజలు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు. లక్షలాది మంది ఉద్యోగ,ఉపాధి కోల్పోయారు. లక్షలాదిమంది మృత్యువాత పడ్డారు. కరోనా సమయంలోనూ పాలకులు పట్టుబట్టి నిర్వహించిన ఎన్నికల పుణ్యమా అని అనేకులు కరోనాకు బలయ్యారు. టీచర్లు ఎందరో మరణించారు. ఇలా మరణించిన వారి కుటుంబాలపై అధ్యయనం చేసి వారిని అదుకునే ప్రయత్నాలు చేయాల్సిది పోయి లెక్కలు తక్కువగా చూపి బాధ్యతల నుంచిప్రభుత్వాలు తప్పుకుంటున్నాయి. గతేడాది ప్రధాని మోడీ ప్రకటించిన 20లక్షల కోట్ల ప్యాకేజీ ఏయే రంగాలను ఆదుకున్నదీ లేనిదీ తెలియడం లేదు. తాజాగా ఇచ్చిన ఐదుకిలోల బియ్యం సాయం కూడా పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే ఈ సంక్షోభంపై అధ్యయనం చేయాలి. గ్రామాల వారీగా లెక్కలు తీయాలి. ఎంతమంది బలయ్యారు..ఏ ఆసుపత్రిలో మరణించారు..వారికి ఎంత ఖర్చయ్యిందీ తెలుసు కోవాలి. ఇలా కోల్పోయిన వారి జీవితాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలి. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు అనేకులు అనాధలయ్యారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు దిక్కులేని వారయ్యారు. ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురు కూడా చనిపోయారు. ఇలా చనిపోయిన వారి విషయంలో సమగ్ర సమాచార సేకరణ నేటికీ జరగడం లేదు. అలాంటి వారికి సాయం అందించేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. కరోనా వైరస్ మహమ్మారితో దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజల జీవితాలు దుర్భరమయ్యాయి. సామాన్యుల కష్టాలను విని, చూసి ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు రంగంలోకి దిగి చేతనైనంత చేయడంతో కొందరైనా పొట్టనింపుకోగలిగారు. బతికిబట్ట కలిగారు. అయితే కొందరు నిత్యం అడుక్కుంటే తప్ప పూటగడవని పరిస్థితిలో ఉన్నారు. ఇన్ని అనుభవాల దృష్ట్యా ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. ఈ దేశంలో ఉన్న అభివృద్ధికి సామాన్యులే పునాది రాళ్లు. దేశంలోని సమస్థ మౌలిక సదుపాయా లకూ వీరే వెన్నెముక అన్నది కూడా మరవరాదు. ఎందుకంటే అనేక మంది ప్రజలు లక్షల్లో డబ్బులు అప్పుచేసి మరీ ఆస్పత్రులకు ధరాపోశారు. కేంద్రం ఆర్భాటంగా ప్రకటించిన అందించిన ప్యాకేజీ వల్ల మేలు జరిగిందా లేదా అన్నది కూడా తెలుసుకు నేందుకు ప్రయత్నం చేయాలి. ప్రభుత్వానికి విస్తృతమైన యంత్రాంగం ఉన్నందున నివేదికలు తెప్పించుకోవాలి. ఇంటిలిజెన్స్ ద్వారా ప్రజలు ఏమనుకుంటున్నారో సమాచార సేకరణ చేయాలి. అవసరమైతే దెబ్బతిన్న రంగాలకు సంబంధించి వివరాలు తెప్పించుకుని ముందుకు సాగాలి. అప్పుడే కరోనా కష్టాల వల్ల ఎంతమంది ప్రజలు దెబ్బతీన్నారో తెలుస్తుంది. ప్రధానంగా నిత్యకూలీలు ఎదుర్కొటున్న సమస్యలపై తక్షణ చర్యలకు ఉపక్రమించాలి. కొన్ని రాష్ట్రాల్లో తగిన చర్యలు తీసుకుని వారిని ఆదుకున్నా. .అవి తక్షణ ఉపశమనం కోసం చేసినవే తప్ప దీర్ఘకాలిక ప్రయోజనాలు ఆశించి చేయలేదు. ఇవన్నీ కళ్లకు కనిపిస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ఆదుకున్న ప్రయత్నాలు చేయడంలేదు. చిత్తశుద్ధిగా వ్యవహరించడం లేదు. దేశ పునర్నిర్మాణంలో అతిపెద్ద భాగస్వాములైన ప్రజలను అనాధలుగా వదిలేస్తే భవిష్యత్ నాశనం కాగలదు. నిజానికి దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ ఉపశమన చర్యలు తీసుకుని, సక్రమమైన వైద్యం అందించే ప్రయత్నం చేసివుంటే సమస్యలే ఎదురయ్యేవి కాదు. కనీసం ఇప్పుడైనా కరోనాతో చనిపోయినవారి వెతలపై అందరూ దృష్టి సారించాలి. అలాగే కరోనాతో ఎంతమంది చనిపోయారో కూడా లెక్కలు తీసేందుకు పనికి వస్తుంది. వారి సంక్షేమం కోసం ఏంచేయాలో, ఇప్పుడెదురైన చేదు అనుభవాలు భవిష్యత్తులో ఎదురు కాకూడదనుకుంటే ఎలాంటి చర్యలు చేయడం అవసరమో లోతుగా ఆలోచించాలి. ఉన్న ఊరును, కన్నవారిని విడిచి, భార్యాబిడ్డల్ని వదిలి వేల కిలోమీటర్ల దూరంలో అనేకులు దినసరి కూలీలు పనిచేస్తున్నారు. ఇలా నగరాలకొస్తున్నవారంతా ఎంతటి దుర్భరమైన స్థితిలో బతుకు లీడుస్తున్నారో పరిశీలన చేయాలి. దేశ సంపద పెంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న వలస జీవుల్ని ప్రభుత్వాలు పూర్తిగా ఉపేక్షిస్తున్నాయి. చెప్పుకోవడానికి పేదరిక నిర్మూలన పథకాలు దేశంలో చాలానే వున్నా.. అవేవీ దినసరి కూలీలను, కార్మికులను ఆదుకోవడలేదని నిరూపితం అయ్యింది. కరోనా దెబ్బతో వలస జీవులకు ఇన్ని దశాబ్దాలుగా ప్రభుత్వాలు చేసిందేమీ లేదని వెల్లడైంది. వలస జీవులతో పనులు చేయించుకుంటున్న యజమానుల్లో అత్యధికులు వారికి సంబంధించి ఎలాంటి రికార్డులూ నిర్వహించడం లేదు. కార్మికులకు న్యాయంగా దక్కవలసిన పథకాలను ఎగ్గొట్టడం కోసం చాలా తక్కువ మందిని లెక్కల్లో చూపుతారు. పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ యంత్రాంగాలు పక్కన పెట్టాయి. కరోనాకన్నా బలమైన మరో వైరస్ రానుందన్న హెచ్చరికల నేపథ్యంలో ఇప్పటినుంచే అప్రమత్తం కావాల్సి ఉంది. ఈదశలో ఇక కార్మికులకు ఉపాధి చూపే దిశగా పథకాలు రూపొందించాలి. వారి కుటుంబాలకు బతుకు భయం లేకుండా చూడాలి. అందుకు తగిన ప్రణాళికలను రచించాలి.

# ధాన్యాగారంగా తెలంగాణ అభివృద్ధి

**వరిధాన్యం కొనుగోళ్లే ఇందుకు నిదర్శనం**

**ప్రోత్సాహకాలతో పెరుగుతున్న పంటల దిగుబడి**

హైదరాబాద్,మే26(: తెలంగాణలో ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. ధాన్యం రాశులే దీనికి నిదర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంతగా ధాన్యం దిగుబడి అయ్యిందో గమనించాలి. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగితున్నారు. ఇదంతా ఓ వైపు గోదావరి ఉరుకులు పరుగులు....సాగుతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానంలో నిలిచిందన్న కేంద్రం ప్రశంసలతో తెలంగాణ వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కనుంది. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమధనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందించింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్ట పోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపుతున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిం దని భారత ఆహార సంస్థ గతేడాది చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యయసాయ రంగం బహుముఖంగా అభివృద్ది చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యా గారంగా,యావద్దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. ఈ విజయం వ్యవసాయరంగ పురోభివృద్ధిలో సాధించిన మైలురాయిగా చూడాలి. కరువులు, వలసలతో కొండంత కష్టాలతో కుమిలిపోయిన అన్నదాతల జీవితాలు గట్టెక్కుతున్నాయి. రైతుబంధుతో పెట్టుబడి సాయంతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరాతో వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులకు కెసిఆర్ శ్రీకారం చుట్టారు. కరోనా సంక్షోభంలో అన్నదాత ఆగం కావొద్దని ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలుచేసేందుకు ఊరూరా కొనుగోళ్లను ప్రారంభించారు. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి తెలంగాణ రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదా తలకు భరోసా దక్కింది. దేశచరిత్రలో ఇప్పటి వరకు ఏ రాష్ట్ర ప్రభుత్వమూ సాహసించని రీతిలో తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది.

# నాణ్యమైన విద్య..సౌకర్యాలు

**ప్రభుత్వ స్కూల్లో పిల్లలను చేర్పించండి**

**ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి**

**ప్రచార కరపత్రాలు ఆవిష్కరణ**

లక్ష్మీదేవిపల్లి/భద్రాద్రి కొత్తగూడెం(:తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తోందని, ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్ల లో చేర్పించాలని పాఠశాల విద్యాశాఖ వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం



శ్రీనగర్ కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మన ఊరు -మనబడి కార్యక్రమంలో భాగంగా నూతన విద్యా సంవత్సరానికి సంబందించిన అడ్మిషన్స్ కోసం ప్రచార కరపత్రాలను ఆర్జెడి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని దీంతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుందన్నారు. మధ్యాహ్న భోజనం పుస్తకాలు యూనిఫాం వంటి సదుపాయాలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సోమశేఖర్ శర్మ, ఎంఈఓ జుంకి లాల్, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, వార్డు మెంబర్ ఒట్టి కొండ సాంబశివరావు, హేమచంద్రాపురం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లీలా, స్కూల్ హెచ్.ఎం.జ్యోతిరాణి, ఎస్ఎంసి ఛైర్మన్ చాంద్ పాషా, ఎస్ఎంసి వైస్ ఛైర్మెన్ రాధిక, విద్యాశాఖ సి ఎం ఓ సైదులు, ఏ ఎం ఓ నాగరాజ శేఖర్, ఏ ఎస్ ఓ సతీష్, పంచాయతీ కార్యదర్శి మూజాహిద్ పాషా, ఏఎన్ఎం శాంతిప్రియ, అంగన్వాడీ టీచర్స్ పుష్ప, అంజలి, చిన్నా దేవి, పేరెంట్స్ టీచర్ కళ్యాణి, ఎండిఎం వర్కర్స్ స్రవంతి, భాగ్య లక్ష్మీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భగవన్నామస్మరణతో ప్రశాంతత!

**( ఆధ్యాత్మిక చింతన)**

తిరుమల,మే26): కలియుగంలో భక్తి పారాయణం అన్నది భగవంతుడి కృప పొందడానికి ఉన్న ఏకైక మార్గం. తపస్సులు ఆచరించి భగవంతుడిని సాధించడానికి ఈ కలికాలంలో అసాధ్యం. భగవంతుణ్ని చేరడానికి నామస్మరణెళి సులభమైన భక్తి మార్గమని మన పూర్వీకులు, మునులు సూచించారు. శ్వాస, ధ్యాసలను ఆ పరమాత్ముని నామ జపం మీదే ఉంచి ఆయన్ని చేరడానికి ప్రయత్నించాలి. నామస్మరణ ద్వారా అనుభూతి కలుగుతుంది. అది అనుభవించిన వారికే దాని మాధుర్యం తెలుస్తుంది. భగవన్నామ స్మరణ ఒక్కటే వారికి మోక్షదాయకమని వేదపురాణాలు చెబుతున్నాయి. సప్త వ్యసన పరులైనా చనిపోయేముందు రామనామ జపం చేస్తారు. నారాయణుడి పేరును తులస్తారు. నారాయణ నామం పదేపదే ఉచ్ఛరించడం వల్ల నేరుగా వైకుంఠానికి చేరుకుంటామన్న భావన కారణంగా ఇలా చేస్తారు.అందుకే భగవంతుడు స్మరణతోనే సాక్షాత్కరించే యుగం ఇది. కలియుగంలో కేవలం మనస్సును లగ్నం చేసి స్మరించాలి. భజనలు, పారాయణాలు, పూజలు మాత్రమే చేయాల్సి ఉంటుంది. ప్రముఖ వాగ్గేయకారులంతా భగవంతుడి నామస్మరణలో తమదైన స్తోత్రాలు చేశారు. అన్నమయ్య, రామదాసు, త్యాగరాజు లాంటి వారంతా భగవంతుడిని ప్రేమతో ఆరాధించారు. నామస్మరణలు, భజనలు, ఆరాధనలు కేవలం భక్తిని మాత్రమే కాకుండా మనిషిలో ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం కలిగిస్తాయి. అనిర్వచనీయమైనా ఆత్మానందాన్ని ఇస్తాయి. మానసిక ఉల్లాసానికి కారణ మవుతాయి. ఆశావహదృక్పథం, ప్రేమతత్వం పెరుగుతంది. ఈ జీవితంలో భగవన్నామ స్మరణ ఒక్కటే ముక్తికి దగ్గరి దారి అని మహర్షులెందరో చాటిచెప్పారు. భగవంతుని అనుగ్రహం పొందడానికి, ఆయన ప్రేమను పొందడానికి ప్రేరణ భక్తి ఒక్కటే. భగవానుని ఆశీస్సులతో నిత్యజీవితంలో ఎదురయ్యే కష్టనష్టాల నుంచి ఉపశమనం పొందడానికి కూడా ప్రేరణ ఇస్తాయి. ఉన్నంతలో సంతృప్తిగా, సంతోషంగా, జీవన విధానాన్ని తీర్చిదిద్దుకునేందుకు ఆధ్యాత్మికత అన్నది దోహపడుతుంది. అంతెందుకు మనమంతా సన్మార్గంలో పయనించాలన్న బలమైన భావన, విశ్వాసం ఏర్పడుతాయి. వేదాంతపరమైన అంశాలను, గురువుల బోధనను, మత గ్రంథాలలో ప్రస్తావించిన విషయాలను కొంత వరకైనా అవగాహన చేసుకొని ఆచరణ చేయడం మంచింది. అయితే ఆచరణలో పెట్టకుండా ఎన్ని ప్రబోధాలు విన్నా, ఎన్ని గ్రంథాలు పారాయణం చేసినా ప్రయోజనం ఉండదు. మన రామాయణ, భారత, భాగవతాది గ్రంథాల్లో వచ్చే కథలన్నీ ఇలాంటి స్ఫూర్తిని రగిలిస్తాయి. పురాణాలు, ప్రబంధాలు ప్రబోధిం చిన ధర్మాలను, జీవన విధానాలను ఆచరణలో పెట్టుకుని,భక్తిభావనలో ముందుకు సాగితే జీవితం సుఖమయం కాగలదు.

# నకిలీ విత్తనాల ముఠా పట్టివేత

**ఉత్పత్తిదారులపై ఉక్కుపాదం మోపుతాం**

**సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర**

హైదరాబాద్,మే26): సగటు రైతుకు అతి పెద్ద సమస్య ఏంటంటే.. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడినప్పుడో, వడగళ్లు పడ్డప్పుడో, కరువు వచ్చినప్పుడో కాదు.. ఒక రైతుకు నకిలీ విత్తనాలే ప్రధాన సమస్య అని సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. కరువు వచ్చినప్పుడో, వడగండ్లు పడ్డప్పుడో రైతు 50 శాతం పంట మాత్రమే నష్టపోతాడు.. కానీ నకిలీ విత్తనం మొత్తం రైతును, రైతు కష్టాన్ని తుడిచిపెట్టేస్తుందని ఆయన అన్నారు. తయారీదారు నుండి ఊర్లలో దుకాణదారు వరకు నకిలీ విత్తనాలనేది పెద్ద మాఫియా.. వీళ్ళ లాభం రైతు ప్రాణం విలువ అని పేర్కొన్నారు. ఈ చైన్‌ను తెగ్గొట్టాలని, ఎట్టి పరిస్థితుల్లో మూలంలోనే ఈ సమస్యను నరికేయాలని ఎప్పటికప్పుడు సీఎం కేసీఆర్ మా పోలీస్ శాఖను హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే మేము నకిలీ విత్తనదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం అని సీపీ స్పష్టం చేశారు.సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల ఫలితంగానే మన తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం నుంచి 90 శాతం వరకు నకిలీ విత్తనాల బెడద తగ్గిందని సీపీ తెలిపారు.

# ఇళ్ల పట్టాలు ఇచ్చారు సరే..చెల్లుబాటు ఎంత

విజయవాడ, మే 26, అమరావతి ఆర్-5 జోన్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అధికారులు అహరహం పనులు చేపడుతుంటే మరోవైపు రైతులు ఆందోళనలకు దిగుతున్నారు రైతులు, పోలీసుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ ఏర్పడుతోంది. రాజధాని మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్దేశించిన ఆర్-5 జోన్‌లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయటం విరుద్ధమని రైతులు అంటున్నారు. ప్రభుత్వంతో చావో రేవో తేల్చుకుంటామని అంటున్నారు. ముఖ్య మంత్రి పర్యటన ముగిసేంత వరకు అమరావ తిలో ఆంక్షలు అమలు చేస్తున్నారు. సుప్రీం కోర్టు షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేయటంతో ప్రభుత్వం నివేశన స్థలాల వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మరోవైపు ఆర్-5 జోన్ పరిధిలోని 25 లేఅవుట్లలో మెరక, అంతర్గత రహదార్ల పనులను రాత్రిళ్లు సైతం నిర్వహించారు. సీఆర్‌డీఏ అధికారులు ఇక్కడే మకాం వేసి పనులు చేయించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం యాజమాన్య హక్కులు లేని పత్రాలను పంపిణీ చేయాల్సి ఉంటుంది. కోర్టు కేసుల్లో ఉంటే ఇళు కట్టుకోవడానికి ఎలా అనుమతిస్తారని.. ఇప్పుడు యాజమాన్య హక్కులు లేని పట్టాలను ఇవ్వడం వల్ల పేదలకు కూడా పెద్దగా మేలు జరగదని విపక్షాలు అంటున్నాయి. పేదలకు ఇచ్చే స్థలాల్లో లక్షలు పోగు చేసుకుని అక్కడ వారు ఇళ్లు కట్టుకోవాల్సి ఉంటుంది. అలా ఇళ్లు కట్టుకున్న తర్వాత కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే వారి సొమ్ము మొత్తం బూడిదలో పోసిన పన్నీరవుతుంది. కోర్టు తీర్పు వచ్చిన తర్వాతే ఇల్లు కట్టుకోండి అని చెబితే ప్రజలు నమ్మరు. అందుకే కోర్టు తీర్పులు క్లియర్ అయిన తర్వాతే అమరావతి భూములు పంపిణీ చేస్తే ప్రభుత్వం నిజాయితీగా ఉందని ప్రజలు నమ్ముతారన్న అభిప్రాయం వినిపస్తోంది. లేకపోతే పేదలు కూడా తమను రాజకీయ కుట్రలకు వాడుకుంటున్నారన్న అభిప్రాయానికి వస్తారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యాభై వేల కుటుంబాలకు అమరావతిలో రైతులు ఇచ్చిన పొలాల్లో సెంటు స్థలాలను కేటాయించడం అంటే చిన్న విషయం కాదు. అయితే ఇలా ఇస్తున్న పట్టాలపై ఒక్క పేద కుటుంబానికి కూడా హక్కు రాదు. రేపు హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థిస్తే.. ఈ ఇళ్ల స్థలాలు ఇప్పుడు పంపిణీ చేసినా పేదలకు హక్కులు లేకుండా పోతాయి. సీఎం జగన్ పేదలకు సెంటు స్థలాలు ఇవ్వాలనుకుంటే.. అనేక చోట్ల ఇతర స్థలాలు ఉన్నాయని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. వివాదాస్పద భూముల్నే ఇవ్వాల్సిన అవసరం లేదంటున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం అమరావతికి రైతులు ఇచ్చిన భూముల్నే ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. కారణం ఏదైనా ఆయన ఇతర అభ్యంతరాలను పరిగణనలోకి తసుకోవడం లేదు. అమరావతి కోసం రైతులు ఇచ్చిన భూముల్ని సెంటు స్థలాలుగా ఇచ్చేసిన వెంటనే అక్కడ ఇళ్లు కూడా కట్టాలని అనుకుంటున్నారు. కానీ ఇళ్లు కట్టాలంటే నిధులు కావాలి. అందుకే ఆర్ 5 జోన్ లో యాభై వేల ఇళ్లు కట్టేందుకు ప్రతిపాదనలు పంపారు. ఇప్పటి వరకూ కేంద్రం ఏపీకి ఇరవై లక్షల ఇళ్లు మంజూరు చేసింది కేంద్రానికి మాత్రం మరో యాభై వేల ఇళ్లకు ప్రతిపాదనలు పంపారు. అదీ కూడా ఆర్5 జోన్‌లో . సెంటు స్థలాలను అమరావతి రైతులు ఇచ్చిన భూములను ఇచ్చినప్పటికీ ఇళ్లు మాత్రం కేంద్ర నిధులతో నిర్మిస్తారు. కేంద్రం ఒక్కో ఇంటికి రూ. 1 లక్ష 80 వేలు ఇస్తుంది. అలాగే ప్రభుత్వం లబ్దిదారులకు పావలా వడ్డ కింద మరో రూ. 35వేలు ఇప్పిస్తోంది. ఈ మొత్తంతో ఇళ్లు నిర్మించాలని అనుకుంటున్నారు. అయితే ముందుగా వీటికి కేంద్రం మంజూరు చేయాల్సి ఉంటంది. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న భూములు వివాదంలో ఉన్నందున వాటిలో ఇళ్ల నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇస్తుందా అన్నది సస్పెన్స్ గా మారింది. పేదలకు మేలు జరిగితే సరే లేకపోతే.. తర్వాత ఆయన పేదలతో రాజకీయం చేశారన్న విమర్శలను గట్టిగానే ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# తిరుమలలో టెక్నాలజీ భద్రత....

తిరుమల, మే 26, ఆధునిక టెక్నాలజి సాయంతో తిరుమలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామన్నారు రాష్ట్ర హోంశాఖ ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా. తిరుమలలో రెండు రోజులపాటు భద్రతాపరమైన అంశాలపై సమీక్ష నిర్వహించామని చెప్పారు. సీసీటీవీ కంట్రోల్ రూమ్ లో కృత్రిమ మేధను ఎలా వినియోగించాలి, ఎలాంటి సాఫ్ట్‌వేర్‌లు వాడాలి అనే అంశాలపై అధ్యయనం చేస్తామన్నారు. అదేవిధంగా యాంటీ డ్రోన్ టెక్నాలజీ, బాడీ స్కానర్స్ వినియోగంపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -1 ను పరిశీలించారు.తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపడానికి ఎస్పీ లేదా ఏఎస్పీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఏడు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు డీఐజీ అమ్మిరెడ్డి. ఈ కమిటీల్లోని అధికారులు 15 రోజుల పాటు పరిశీలన జరిపి నివేదిక సిద్ధం చేస్తారని.. మరోసారి సమావేశమై సమీక్షిస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తర్వాత కమిటీలు చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తామన్నారుఅంతకుముందు తిరుమల శ్రీవారి ఆలయం, కొత్త పరకామణి భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1, కమాండ్ కంట్రోల్ రూమ్ తదితర ప్రాంతాలను పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించి భద్రత అంశాలను తనిఖీ చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో తిరుమలలో సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తించే విధానాన్ని పరిశీలించారు. తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ సీవీఎస్వో నరసింహ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీ సుమిత్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది.మరోవైపు తిరుమలలో భద్రతాపరమైన అంశాలపై తిరుమల అన్నమయ్య భవన్‌లో ఉన్నత స్థాయి సెక్యూరిటీ ఆడిట్ జరిగింది. కోవిడ్ అనంతరం తిరుమలకు యాత్రికులు పెరగడం, వాహనాల రద్దీ పెరగడంతో భద్రతను ఎలా పెంచాలనే విషయమై చర్చించడానికి టీటీడీ భద్రతాధికారులు, పోలీసు శాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. తిరుమలకు పటిష్టమైన భద్రత కోసం అన్ని దళాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని హరీష్ కుమార్ గుప్తా అభిప్రాయపడ్డారు. అంతకుముందు, టీటీడీ సీవీఎస్వో శ్రీ నరసింహ కిషోర్, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి వేర్వేరుగా

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తిరుమలకు సంబంధించి ఇప్పటికే ఏర్పాటు చేసిన భద్రత, ఇంకా భద్రతను మరింత పటిష్టం చేయవలసిన ప్రదేశాల గురించి తెలియజేశారు.అలిపిరి సప్తగిరి టోల్‌గేట్ దగ్గర టీటీడీ ఉద్యోగులను, కూరగాయల వాహనాలను, కార్గో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని.. ఆ తర్వాతనే తిరుమలకు అనుమతించాలని.. అప్పుడే నిషేధిత వస్తువులను అరికట్టగలమన్నారు. తిరుమలలో శాంతి భద్రతల కోసం క్రైమ్ పార్టీ, ఐడి పార్టీలను బృందాలుగా ఏర్పాటు చేసి ముందస్తు సమాచార వ్యవస్థను బలోపేతంతో కట్టడి చేస్తున్నామన్నారు. తిరుమల పుణ్యక్షేత్రం నందు ఎమర్జెన్సీ అలారం సిస్టంను ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించుటకై కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఇలా చాలా నిర్ణయాలు తీసుకున్నారు.

# ఏపీలో ఎడతెగని పంచాయితీలు

విజయవాడ, మే 26, వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినా, లేదా జనసేనతో కలిసి పోటీ చేసినా గెలుస్తామనే గ్యారెంటీ వచ్చేసినట్లుంది. పైగా బీజేపీపై ఏపీ జనంలో వ్యతిరేకత ఉందని పసిగట్టి టీడీపీ వ్యూహం మార్చేసింది. కానీ, దీర్ఘకాలిక వ్యూహాల్లో భాగంగా టీడీపీకి దూరంగా ఉండాలని బీజేపీ కేంద్ర నాయకత్వం నిర్ణయించుకుంది. దీంతో బీజేపీతో ఇక లాభం లేదనుకున్న చంద్రబాబు వ్యూహం మార్చినట్లు కనిపిస్తోంది.చంద్రబాబు అంచనా ప్రకారం ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పోటీ చేస్తే ఈ కూటమి అధికారంలోకి రావడం పక్కా. టీడీపీతో కలిసేందుకు జనసేన సిద్ధంగానే ఉంది. మరోవైపు ఇప్పటికే జనసేన-బీజేపీ కూటమిగా ఉన్నాయి. కానీ, టీడీపీతో కలిసేందుకు బీజేపీ సిద్ధంగా లేదు. పైగా జనసేనను కూడా దూరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తోంది. దీని ద్వారా అంతిమంగా లబ్ధి పొందేది వైసీపీ. ఆ పార్టీని అధికారంలోకి తేవడానికి ఇదంతా బీజేపీ అమలు చేస్తున్న వ్యూహం. ఢిల్లీ కేంద్రంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పవన్ కల్యాణ్ వ్యూహాత్మకంగా బీజేపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. పవన్ నేరుగా బీజేపీ ముఖ్యులతో ఇదే ప్రతిపాదన పైన చర్చలు చేసారు. ఇప్పుడు కర్ణాటక ఎన్నికల ఫలితాలు వ్యతిరేకంగా రావటంతో పవన్ ప్రతిపాదన పైన బీజేపీ సానుకూలంగా స్పందిస్తుందనే అంచనాలు పెరిగాయి. ఏ నిర్ణయం తీసుకోబోతున్నారనేది అస్పష్టంగానే ఉంది. పొత్తుల వ్యవహారం పైన బీజేపీ నుంచి ఇప్పటి వరకు స్పష్టత లేదు కానీ, తాము కోరుకున్న దానికి భిన్నంగా కేంద్రం నుంచి సీఎం జగన్‌కు మద్దతు కనిపిస్తోంది.ఏపీలో వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ వ్యతిరేకతతో ఉన్నట్లు కనిపిస్తున్నా.. లోపాయికారిగా ఆ పార్టీకి బీజేపీ సహకరిస్తోంది. ఇది నిజమే అనిపించకమానదు. కొన్ని అంశాల్ని పరిశీలిస్తే. అధికారికంగా రెండు పార్టీల మధ్య ఎలాంటి పొత్తూ లేదు. కానీ, కేంద్రంలో బీజేపీకి ఎలాంటి మద్దతు అవసరమైనా సరే వైసీపీ ముందుంటుంది. దేశంలో ఎన్ని పార్టీలు బీజేపీపై ఎన్ని విమర్శలు చేస్తున్నా వైసీపీ మాత్రం మోదీని కానీ.. బీజేపీని కానీ ఒక్క మాట కూడా అనలేదు. పోనీ ఇంత మద్దతు ఇస్తున్నప్పటికీ ఏపీకి బీజేపీ ఏమైనా ఒరగబెట్టిందా అంటే అదీ లేదు. బీజేపీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వదు. ఏపీకి గర్వకారణమైన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు పరం చేస్తోంది. అయినా వైసీపీ మౌనంగానే ఉంటుంది. ఏపీకి ఏ ప్రయోజనం కలగకపోయినా వైసీపీ నేతలు అడగరు. 25 మంది ఎంపీలను ఇస్తే అవన్నీ ఎందుకు రావు అంటూ చెప్పుకొచ్చాడు. తీరా జగన్ అధికారంలోకి రాగానే వాటి ఊసే మర్చిపోయాడు. కేంద్రాన్ని ఈ విషయంలో ప్రశ్నించకపోగా పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాడు జగన్. దీంతో ఇరుపార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందనే ప్రచారం ఊపందుకుంది.జగన్ ఇక్కడే తన రాజకీయ చతురత ప్రయోగించాడు. ప్రత్యేక హోదా రానందుకు చంద్రబాబును విమర్శించాడే తప్ప బీజేపీని జగన్ ఏమీ అనలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో చంద్రబాబు బీజేపీపై తిరుగుబాటు చేసి ఆ పార్టీకి దూరమయ్యారు. దీంతో మోదీతో, బీజేపీతో చంద్రబాబుకు ఉన్న బంధం తెగిపోయింది. దీనిలో నష్టపోయింది చంద్రబాబు. లబ్ధి పొందింది జగన్. ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ సీఎం జగన్ ఆర్థిక కష్టాలతో పథకాల అమలు కష్టంగా మారుతుందని ప్రతిపక్షాలు అంచనా వేసాయి. ఉద్యోగుల బకాయిలు..కాంట్రాక్టర్లకు విడుదల చేయాల్సిన పెండింగ్ బిల్లులు.. నిర్వహణ ఖర్చుల భారం సమస్యగా మారుతుందని లెక్కలు వేసారు. ఇదే సమయంలో ప్రభుత్వం పైన రాజకీయంగా దాడిని పెంచారు. ముఖ్యమంత్రి జగన్‌కు పాలనా పరంగా ఆర్దిక నిర్వహణ ప్రధాన సమస్యగా మారుతోంది. ఎన్నికల ఏడాది కావటంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే పెండింగ్ హామీలు..బిల్లుల విడుదల చేయాల్సి ఉంది . ఏపీకి రావాల్సిన రెవెన్యూ లోటు నిధుల కోసం ఎంతగా ప్రయత్నించినా ఆమోదం చెప్పని కేంద్రం.. ఇప్పుడు విడుదలకు ఆదేశాలు ఇచ్చింది.ఎన్నికల సమయంలో జగన్ సర్కార్‌కు ఈ మధ్య కేంద్రం భారీ రుణాలు ఇస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 32 వేల కోట్లకు పైగా రుణాలకు ఏపీకి కేంద్రం ఇప్పటికే అనుమతిచ్చింది. ఏపీలో ఉన్న ఆర్థిక కష్టాల నేపథ్యంలో కేంద్రం ఇస్తోన్నఈ రుణం నిర్ణయం భారీ ఉపశమనంగా మారనుంది. నిజానికి భారతీయ జనతాపార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 0.5శాతం ఓట్లు కూడా లేవు. దీంతో ఏపీకి ఆర్థికంగా అండగా ఉంటూ లోపాయికారీ ఒప్పందం ద్వారా భారతీయ జనతా పార్టీ 5-6 పార్లమెంట్ స్దానాలని దక్కించుకోవాలన్నది వ్యూహం. అయితే ఈ కొత్త పొత్తుల వార్తల నేపథ్యంలో చంద్రబాబు-పవన్ తమ పార్టీలతోనే పొత్తు ప్రకటిస్తాయా అనేది తేలాల్సి ఉందిఇక సీఎం జగన్ విషయానికి వస్తే... ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, పార్టీలో ఉన్న సంస్థాగత లోపాలు సరిదిద్ది, అసమ్మతిని చల్లార్చాల్సి ఉంది. కొన్ని స్థానాల్లో అభ్యర్థులను మార్చి చౌకబారు విమర్శలు చేస్తున్న పార్టీ నాయకులను మంత్రులను అదుపు చేసి పార్టీపై నియంత్రణ సాధించి, క్షేత్ర స్థాయి పరిస్థితులను కార్యకర్తలతో సమీక్షించి. పార్టీ పరంగా కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. అభివృద్ధి, సంక్షేమం గురించి అధికారులతో చర్చించి వారిని భాగస్వాములను చేసి లోపాలు సరిదిద్దాలి.

# దుర్గా దేవస్థానం కాదు.. సూర్య ఆలయం

విజయవాడ, మే 26, విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ ఆలయ బస్సు టికెట్‌పై వివాదం మొదలైంది. ఏకంగా ఆలయం పేరు మార్చేశారంటూ టీడీపీ జగన్ సర్కార్‌ను టార్గెట్ చేసింది. 'చివరకు రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాల పేర్లు కూడా మార్చేస్తున్నారు. బెజవాడలో ఇంద్రకీలాద్రి పై కొలువై ఉన్న కనకదుర్గమ్మ పేరున ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పేరుని శ్రీ సూర్య మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంగా మార్చి, టికెట్ లు ఇస్తున్నారు. నీ సైకో బుద్ధులకు అంతే లేదా, జగన్ రెడ్డి ?' అంటూ ఘాటుగా స్పందించింది.విజయవాడ దుర్గమ్మ దర్శనానికి వెళ్లే భక్తుల కోసం దేవస్థానం బస్సులు నడుస్తున్నాయి. ఆలయానికి సంబంధించి మొత్తం తొమ్మిది బస్సులు ఉన్నాయి.. అందులో నాలుగు బస్సులను ప్రతి రోజూ విజయవాడ రైల్వేస్టేషన్, బస్టాండ్ నుంచి ఇంద్రకీలాద్రిపై దుర్గగుడికి నడుస్తున్నాయి. మరో మూడు బస్సులను కొండ దిగువన ఉన్న దుర్గాఘాట్ నుంచి నడుస్తున్నాయి. రెండు బస్సులు స్టాండ్ బైగా ఉంచింది దేవస్థానం. ఈ బస్సుకు టికెట్ ధర రూ.10 నిర్ణయించారు. ఈ టికెట్ విషయంలోనే వివాదం మొదలైంది.టికెట్‌పై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం బదులుగా శ్రీ సూర్య మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పేరుతో ప్రింట్ చేశారు. మిగిలిన వివరాలను కూడా ప్రస్తావించారు. అయితే దుర్గా మల్లేశ్వర స్వామి పేరు బదులు శ్రీ సూర్య మల్లేశ్వర స్వామి పేరును ప్రింట్ చేయడంపై విమర్శలొస్తున్నాయి. ఈ విషయాన్ని టీడీపీతో పాటూ మరికొందరు ట్వీట్ చేశారుఆలయం పేరును మార్చేశారని.. ఈ తప్పు పొరపాటున జరిగిందా లేక ఇంకేదైనా కారణం ఉందా అనే చర్చ జరుగుతోంది. ఒకవేళ పొరపాటున జరిగితే వెంటనే ఈ ప్రింటింగ్ రోల్‌ను వెంటనే తొలగించాలని కోరుతున్నారు. ఈ టికెట్‌పై ఆలయం పేరు మార్చడంపై కొందరు నెటిజన్లు మండిపడుతున్నారు. సోషల్ మీడియాలో ఈ టికెట్ వైరల్ అవుతోంది.ఈ బస్సులు ప్రతి రోజూ ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు రైల్వేస్టేషన్, బస్టాండ్?దుర్గగుడి మధ్య బస్సులు సర్వీసులు నడిపిస్తున్నారు. పండుగల సమయంలో, రద్దీ ఉన్నప్పుడు ట్రిప్పుల సంఖ్యను పెంచుతారు. ఈ బస్సుల్లో విజయవాడ బస్టాండ్, రైల్వేస్టేషన్, దుర్గాఘాట్ నుంచి రూ.10 టికెట్ వసూలు చేస్తారు. అయితే గతంలో ఈ రూ.10ని కూడా రద్దు చేయాలని ప్రతిపాదనలు తెచ్చారు. మరి ఈ టికెట్ వ్యవహారంపై దేవస్థానం స్పందించాల్సి ఉంది.

## శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు వైభవంగా ధ్వజారోహణం

తిరుపతి, మే 26 తిరుపతి శ్రీ గోవింద రాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం 8.22 నుండి 8.49 గంటల మధ్య మిథున లగ్నంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడ చిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీవారి ఆస్థానం ఘనంగా జరిగింది.

అంతకుముందు శ్రీగోవిందరాజస్వామి వారు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించారు. ఈ ఊరేగింపు ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ముందుగా పర్యవేక్షిస్తారని ప్రతీతి. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ట , రక్షా బంధనం చేపట్టారు. మిథున లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం ధ్వజారోహణం ఉద్దేశం

# గూడూరు హైవేలో డిజిటల్ స్పీడో మీటర్

నెల్లూరు అత్యంత వేగంగా వెళ్లే వాహనాలు వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువ గా జరుగుతున్నాయి. ఈ ప్రమాదం ఏ స్థాయి లో ఉంటుందో తెలుపుటకు గూడూరు హైవే మీద జరిగినా ప్రమాదాన్ని సిసి కెమెరా లో రికార్డుయన వీడియోను పోలీసులు విడుదల చేసారు. అత్యంత వేగంగా వాహనాలు నడుపుతూ ప్రాణాలు మీదకి తెచ్చుకుంటున్నారు. పోలీస్ అధికారులు కొన్నిచోట్ల. ఎంత స్పీడ్ పోవాలో నిర్ణయించి అక్కడ బోర్డు పెట్టినప్పటికీ ఆ బోర్డు చూస్తూ కూడా అంత కన్నా వేగంగా వాహనాలు నడుపుతూ వెళుతుంటారు. అత్యంత వేగమే ఎన్నో జీవితాలన్నీ బలిగొంది . ఆ వేగమే ఎన్నో కుటుంభాలను నిరాశ్రయులను చేసింది. ఈ క్రమంలో ఆ ప్రమాదాలు అరికట్టేందుకు గూడూరు పోలీసు అధికారులు ప్రతిష్టాత్మకంగా డిజిటల్ స్పీడో మీటర్ గన్ అనే యంత్రాన్ని ప్రవేశపెట్టారు . గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, రూరల్ సిఐ దశరధ రామారావు ,రూరల్ ఎస్సై బ్రహ్మానాయుడు, స్పిడో మిటర్ గన్ గూడూరు హైవే లో లాంఛనంగా ప్రాంభించారు. స్పీడ్ గన్ పనితీరును డిఎస్పి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ లో భాగంగా ప్రజల శ్రేయస్సు కోరి డిజిటల్ స్పిడో మిటర్ గన్ ను హైవే వద్ద అమర్చడం జరుగుతుందని అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రకారం నిర్ణయించిన స్పీడ్ కన్నా ఎక్కువ స్పీడ్ లో వాహనాలు వెళుతుంటే ఆటోమేటిక్గా ఈ యంత్రం ఫోటో తీసి వాహనా యజమానికి ఫైన్ బిల్లు పాస్ చేస్తుందని తెలిపారు. కావున వాహనాదారులు, ట్రాఫిక్ నియమానిబంధనలు తప్పకుండా పట్టించాలని పోలీసులు అధికారులు హెచ్చరించారు.

# గడపగడపలోనూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

ఆముదాలవలస రాష్ట్రం లో ముఖ్యమంత్రిగా వైయస్ ఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మి సీతారాం పేర్కొన్నారు. సరుబుజ్జిలి మండలం మతలబుపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు .నిరుపేదల గౌరవాన్ని పెంచేలా జగన్ ప్రభుత్వనీ అడుగులు వేస్తుందన్నారు.ఈ సందర్భంగా అందులో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల లబ్ధి ఏ మేరకు చేకూరురుతుందో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ఆలోచన, ఆశయానికి ప్రతిరూపంగా ఉన్న గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశాన్ని ఆయన ప్రజలకు వివరించారు.నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర లో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా చూశారన్నారు. నేను విన్నాను.. నేను ఉన్నాను ఉంటూ ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామంటూ భరోసా కల్పించారన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చామని చెబుతూ మిగిలిన ప్రజాసమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం అన్నారు.సాంకేతిక పరమైన సంక్షేమ పథకాలు అందకపోతే, గ్రామ సచివాలయం ద్వారా దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు.ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజానీకం ముందు ఉంచేందుకు ఇది ఒక చక్కటి కార్యక్రమం అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధిని, కలిగే ప్రయోజనాలను ప్రతి గడపకు వివరిస్తుంటే ప్రజల ముఖాన ఆనందం కనిపిస్తుంది అని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రంలో ప్రతి నియోజవర్గం లో విజయవంతం అయిందని అన్నారు.ఇంతటి మంచి కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం ఒక శుభ పరిణామంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె వి జి సత్యనారాయణ, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బెవర మల్లేశ్వరరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్రశేఖర్, స్థానిక ఎసర్పంచ్ కృష్ణ తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు మరియు ఎంపీడీవో, ఎంఈఓ, ఏవీవో, అగ్రికల్చర్ ఏవో, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీ కూర్మ ఆలయంలో నిత్యాన్నదానానికి ఏడాది

శ్రీకాకుళం ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీకూర్మం దేవస్థానంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతో ప్రారంభించిన నిత్యాన్నదాన కార్యక్రమానికి ఏడాది పూర్తయిన వేళ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకూ, యాత్రికులకూ భోజన వసతి కల్పించడం ఆనందంగా ఉంది. దాతల సహకారంతో ఇటువంటి సమున్నత కార్యక్రమం ఏర్పాటు చేయగలిగాం. ఇందుకు సంబంధించి ట్రస్టు ఏర్పాటు చేసి,ఈ కార్యక్రమాన్ని నిరాటంకంగా చేస్తున్నాం. ఈ విషయమై ట్రస్టు బోర్డు మెంబర్లు చేస్తున్న కృషి ఎంతో సమర్థంగా ఉంది. వారి కృషి కారణంగానే రుచికరమైన, శుచికరమైన భోజనం అందించగలు గుతున్నాం. భోజనం విసుగుతో కాకుండా ప్రేమతో పెట్టాలి. అభిమానంతో పెట్టాలి. అతిథిని ప్రత్యేకించి గౌరవించి భోజనం ఎనభై లక్షల రూపాయలు)ను మరింత పెంచేందుకు చాలా మంది ఆసక్తి గా ఉన్నారు. దాతల పేర్లు చెబుతూ ఇక్కడ నిత్యాన్నదానం చేస్తూ ఉన్నారు. ఇదెంతో మంచి కార్యక్రమం. జిల్లాలో ఉన్న వారంతా ఇందులో పాల్గొనాలి. అన్నదానం ద్వారా దక్కే గౌరవం మరో చోట దక్కదు. ఆ గౌరవాన్ని అంతా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా వాసులకు విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను

# విప్లవ చిత్రాలతో ప్రజల్లో చైతన్య స్ఫూర్తి కలిగించిన నటుడు దర్శకుడు మాదాల రంగారావు

**-నేడు ఆయన వర్ధంతి**

విప్లవ చిత్రాలతో ప్రజల్లో చైతన్య స్ఫూర్తి కలిగించిన నటుడు, నిర్మాత, దర్శకుడు మాదాల రంగారావు, మాదాల రంగారావు స్వగ్రామం ప్రకాశం జిల్లా మైనంపాడు. 1948 మే 25న ఆయన జన్మించారు. వామపక్ష భావజాలం కలిగిన ఈయన అవినీతి, అణిచివేత లాంటి సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తూ అనేక సినిమాలు రూపొందించాడు. నవతరం ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థ స్థాపించాడు. మరో కురుక్షేత్రం, యువతరం కదిలింది, ఎర్రమల్లెలు, విప్లవశంఖం, నవోదయం, మహాప్రస్థానం, తొలిపొద్దు, ప్రజాశక్తి, బలిపీఠంపై భారతనారి, ఎర్రపావురాలు, స్వరాజ్యం, జనం మనం వంటి సినిమాల్లో నటించారు. నాంపల్లి స్టేషన్ కాడా రాజా లింగో, కాలేజీ కుర్రవాడ కులాసాగా తిరిగేటోడా, అమరవీరులెందరో అనే పాటలు అత్యంత ప్రజాదరణను పొందాయి. ప్రజా నాట్యమండలి లో క్రియాశీలక సభ్యుడిగా పని చేశారు. మరో ప్రముఖ దర్శకుడు టి. కృష్ణ, నిర్మాత పోకూరి బాబురావు ఈయన సహాధ్యాయిలు. రంగారావు కొడుకు మాదాల రవి. తండ్రి సినిమాల్లో బాల నటుడిగా నటించాడు.1980-90 దశకంలో సామాజిక విప్లవ సినిమాలతో తెరపై సంచలనం సృష్టించాడు. వామపక్ష భావజాలంతో రూపొందిన వీరి చిత్రాలు మంచి ప్రజాదరణ పొందాయి. ఓ దశలో స్టార్ హీరోలకు ధీటుగా మాదాల నిర్మించిన చిత్రాలు కలెక్షన్లను సాధించాయి. వామపక్ష సిద్ధాంతాలకు అండదండగా వుంటూ తాను నిర్మించిన చిత్రాల ద్వారా వచ్చిన లాభాన్ని సీపీఎం పార్టీ కార్యాలయానికి విరాళంగా ఇచ్చేవాడు.

# మట్టిలొల్లిలో ఎవరు పాత్రులు

**- నాలుగేళ్లలో లేని గొడవ ఇప్పుడు ఎందుకు**
**-ప్రజలను వెర్రి వాళ్ళను చేయడానికేనా**
**-అధికారులు ఎందుకు వివరణ ఇవ్వడం లేదు**
**-అంతా దొంగలే అంటున్న ప్రజలు**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మట్టిలొల్లి పంచాయతీ ఆగడం లేదు. రోజుకో మలుపు తిరుగుతున్నది. ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు తీవ్రతరం చేస్తున్నా అధికార పార్టీ వారు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు. నిప్పు లేనిదే పొగ రాదు కదా అనేది పత్రికల వాదన. అధికారులపై ఆరోపణలు గుప్పిస్తూ పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు ఇటు అధికారులు, అటు అధికార ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో వార్త కథనాలకు బలం చేకూరుతున్నాయి. మరి జిల్లా స్థాయి అధికారులు కూడా మౌనం పాటిస్తే ప్రజలకు ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలో పాపం విలేకరులకు అర్థం కాని ప్రశ్నలా మిగిలింది. రోజు జిల్లా స్థాయి కథనాలు మెయిన్ హెడ్డింగ్ లతో మట్టి వార్తలు వస్తుంటే, గ్రామస్తులు అడ్డుకుంటే అధికారులు కొంత స్పందించి ముందడుగు వేసి మట్టి లారీలను పట్టుకున్నారు. తర్వాత కథ మామూలే అంటున్నారు ప్రజలు. అయితే అధికారులకు ఇంకా సదరు ప్రజాప్రతినిధుల నుండి పూర్తి స్థాయిలో స్క్రిప్ట్ రాలేదని, అటు నుండి వస్తే గాని సంబంధిత అధికారులు స్పందించరని ప్రతిపక్ష నాయకుల వాదన. రాజకీయాల మధ్యలో తాము నలిగి పోతున్నా మని అధికారుల ఆవేదన. నిజాయితీగా విధులు నిర్వహించడం మరిచి పోయిన కొంతమంది అధికారులతో కూడా తమ లాంటి వారికి ఇబ్బందులు తప్పడం లేదని మరి కొందరు అధికారులు వాపోతున్నారు. ఏది ఏమైనా ప్రజాప్రతినిధుల మధ్యలో అధికారులు పావులుగా మారుతున్నారనేది నిజం. ఇప్పుడు నడుస్తున్న రాజకీయాల్లో ఎక్కువ శాతం ఉన్నత స్థాయి అధికారుల కంటే ఆ నియోజకవర్గం ఎమ్మెల్యేకు బలం ఎక్కువైందని పలువురి ఆరోపణలు. ఏ అధికారి రావాల్లన, తక్షణమే సాగా నంపాలన్నా అంతా ఎమ్మెల్యే చేతుల్లోకి మారి పోయిందీ వ్యవస్థ. అందులో ముఖ్య శాఖలకు ఎమ్మెల్యే ఫైరవీలే ఎక్కువగా ఉంటాయని, గతంలో ఇక్కడ పనిచేసిన ఓ ఉన్నత స్థాయి అధికారి ఎవరి మాట వినకుండా నిక్కచ్చిగా ఉంటే ట్రాన్స్ఫర్ చేయించ డంలో కొంతమంది ఎమ్మెల్యేల కృషి ఉందని ఆరోపణలు వినిపించాయి. ఇక అసలు విషయం లోకి వస్తే గత నాలుగేళ్లలో కనిపించని అవినీతి ఇప్పుడే ఎందుకు కనిపిస్తున్నది.

ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతూ పత్రికల్లో పాతక శీర్షిక అవుతు న్నారు. అంతకు ముందే తాము మట్టిని తమకు అనుకూలంగా ఉన్న చోట పోసుకొని, అవసరం మేరకు మట్టిని లారీల్లో తరలిస్తున్నారని కొంతమంది సానుభూతిపరులు ప్రెస్ మీట్ పెట్టి చెప్తున్నారు. అసలు మట్టి ఎవరిది, ఎవరు తరలిస్తున్నారు, వివరణ ఇవ్వాలసింది ఎవరు. ఇటుక బట్టి యాజమాన్యం దీనిపై స్పందించాల్సి ఉండగా, ఇందులో కొంతమంది అధికార పార్టీ వారికి చెందిన బట్టీలు ఉన్నాయి. ఓ సామాజిక సంఘం వారు మాత్రం ఇటుక బట్టీలు మూత పడితే కార్మికులు నష్ట పోతారని ఆవేదన చెందుతున్నారు. ఈ ఇటుక బట్టిలో ఎంతమంది స్థానికులు పనిచేస్తున్నారో చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. మట్టిని నమ్ముకున్న రైతు మట్టి కొట్టుకు పోతున్నాడు. మట్టిని అమ్ముకుంటున్న వాళ్ళు మాత్రం కోట్లకు పడిగెత్తుతున్నారు. తలా పాపం తిలా పిడికెడు అన్నట్లు ఇందులో అందరికి న్యాయం జరిగిందనేది జగమెరిగిన సత్యం. ఏది ఏమైనా మట్టి చుట్టు నడుస్తున్న వ్యవహారం ఇప్పట్లో ముగిసేలా లేదు.

## 8వ సారి పరీక్ష రాసి సివిల్స్ కొట్టిన హెడ్ కానిస్టేబుల్



ఢిల్లీ ,పట్టు వదలని విక్రమార్కుడిలా వరుసగా ఏడుసార్లు యుపిఎస్సి పరీక్షలు రాసిన ఢిల్లీకి చెందిన హెడ్ కానిస్టేబుల్ రాంభజన్ కుమార్ ఎట్టకేలకు 8వ ప్రయత్నంలో విజయం సాధించారు. సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రాంభజన్ కుమార్ యుపిఎస్సి 2022 పరీక్షలో 667వ ర్యాంకు సాధించి విజేతగా నిలిచారు. రాజస్థాన్‌లో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన రా34 ఏళ్ల రాంభజన్ తండ్రి కూలి పని చేస్తున్నారు. అనేక సవాళ్లను, ఆటుపోట్లను ధైర్యంతో ఎదుర్కొన్న రాంభజన్ ఎనిమిదవసారి పరీక్ష రాసి గట్టి పోటీ మధ్య విజయం సాధించారు. రాంభజన్ జీవితం, లక్ష్యాన్ని సాధించడానికి ఆయన పడిన కష్టం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు. పోలీసు అధికారిగా ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్న ఆయన కల నెరవేరడం వెనుక కఠోర పరిశ్రమ దాగి ఉంది. ఒక పక్క కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే యుపిఎస్సి పరీక్షకు ఆయన సన్నద్ధమయ్యారు. చదువు తప్ప మరో ధ్యాస లేకుండా కష్టపడ్డారు. చిన్నతలంలోనే కుటుంబాన్ని పోషించడానికి తాను కూడా కూలీ వనులకు ఆయన వెళ్లేవారు.రాజస్థాన్‌లోని దౌసా జిల్లా బాపి అనే కుగ్రామానికి చెందిన తమది నిరుపేద కుటుంబమని, తన తల్లిదండ్రులు కూలి వనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని రాంభజన్ తెలిపారు. గ్రామంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించానని, 12వ తరగతి పాసైన తర్వాత ఢిల్లీ పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యానని ఆయన చెప్పారు. ఉద్యోగం చేస్తూ డిగ్రీ, పిజి పూర్తి చేశానని, 2012లో హిందీలో ఎన్ఇటి సాధించానని ఆయన తెలిపారు. 2015లో అంజలీ కుమారిని వివాహం చేసుకున్న రాంభజన్ తన సీనియర్ అధికారుల స్ఫూర్తితో సివిల్ సర్వీసెస్‌కు సన్నద్ధమయ్యారు. ఇందుకోసం కోచింగ్ తీసుకున్నప్పటికీ స్వీయ అధ్యయనం ద్వారా పరీక్షలో విజయం సాధించినట్లు ఆయన తెలిపారు.

## ఆదివాసీలపై వైమానిక బాంబు దాడులు నిలిపివేయాలి

సంగారెడ్డి మే 26 మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆదివాసీలపై వైమానిక బాంబు దాడులు నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేసారు.ఆదివాసులపై జరుగుతున్న వైమానిక దాడులు అమానుషమని ప్రభాకర్ తీవ్రంగా మండిపడ్డారు. 27 న హైదరాబాద్ లో జరిగే రేపు 55వ వసంత విప్లవ మెగా గర్జన నక్సల్ బరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. దండకారుణ్యం శత్రు దేశమా? దండకారణ్యం ఆదివాసీలపై వైమానికదాడులు ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడి వర్గం విదేశీ కార్పొరేట్ కంపెనీల అడవి దోపిడీ కోసం అవకాశం ఇవ్వటం ప్రారంభించిన అన్నారు. మానవ సంబంధాల్లో సంక్షేమంతో పాటు నిర్బంధం పెరిగి పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చారని, సిబిఎస్సి సిలబస్ లో ప్రజాస్వామ్యం అనే పదం తీసివేయడం దుర్మార్గమైన చర్యఅని అన్నారు.దీనిని అమానుషంగా పాలకులు అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు రాజ్యాంగం వారికి అడ్డు వస్తుందనే ఉద్దేశం తో కాషాయ కూటమి కుట్ర చేస్తుందని అని విమర్శించారు. దేశం భవిష్యత్తును ప్రజాస్వామ్యాన్ని అందరూ కాపాడుకోవాల్సిన బాధ్యతగా ఉందని ప్రభాకర్ పేర్కొన్నారు.

## అతనో రోజు కూలీ.. తెల్లారేసరికి అకౌంట్‌లో రూ.100 కోట్లు...



కోల్ కత్తా మే 26 అకౌంట్‌లో పొరపాటున రూ.100 పడితేనే చాలామంది మురిసిపోతుంటారు. మరి తెల్లారేసరికి ఖాతాలో రూ.100 కోట్లు పడితే!!.. నిజజీవితంలో ఇలాంటివి ఎందుకు జరుగుతాయిలే.. ఏదో కల వరకైతే ఓకే అని అనుకుంటున్నారా?. కానీ పశ్చిమబెంగాల్‌కు చెందిన ఓ రోజు కూలీకి కల లాంటి నిజం అనుభవపూర్వకంగా ఎదురైంది. మహ్మద్ నసీరుల్లా మండల్ అనే వ్యక్తి రాత్రికి రాత్రే రూ.100 కోట్లకు అధిపతయ్యాడు. పడుకునే ముందు అకౌంట్‌లో కేవలం రూ.17 మాత్రమే ఉండగా తెల్లారేసరికి రూ.100 కోట్లు వచ్చిపడ్డాయి. ఎలా పసిగట్టారో ఏమోగానీ దేగన సైబల్ సెల్ డిపార్ట్‌మెంట్ అధికారులు మండల్ ఇంటికెళ్లి నోటీసులు ఇచ్చారు. అధికారులు వచ్చి నోటీసులు ఇచ్చే వరకు అకౌంట్‌లో వంద కోట్లు ఉన్నాయనే విషయం అతడికి తెలియదు. మే 30న విచారణకు రావాలని అధికారులు కోరారు. ఒక్కసారిగా ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఎలా వచ్చిందో వివరణ ఇవ్వాల్సిందిగా నోటీసుల్లో స్పష్టం చేశారు. దీంతో రూ.100 కోట్లు పడ్డాయనే సంతోషం కూసింత కూడా లేకపోగా విచారణలో ఏం చెప్పాలో తెలియక కలవరపడుతున్నాడు.అనూహ్యమైన ఈ పరిణామంపై నసీరుల్లా మండల్ తీవ్రంగా ఆందోళన చెందుతున్నాడు. “ పోలీసుల నుంచి కాల్ వచ్చిన నాటి నుంచి నాకు నిద్ర పట్టడం లేదు. ఏం చెయ్యాలో నాకు తెలియదు. నా బ్యాంక్ అకౌంట్‌లో రూ.100 కోట్లు ఉన్నాయి. మొదటిసారి నమ్మలేకపోయాను. కానీ మళ్లీ మళ్లీ చెక్ చేసుకున్న తర్వాత గానీ అవి రూ.100 కోట్లని నమ్మలేకపోయాను” అని మండల్ గుర్తుచేసుకున్నాడు. గూగుల్ పేలో చెక్ చేసుకుంటే ఏడు అంకెల సంఖ్యలో డబ్బు ఉందని, ఇంత పెద్ద మొత్తంలో డబ్బు తన ఖాతాలోకి ఎలా వచ్చిందో తెలుసుకునేందుకు తన అకౌంట్ ఉన్న పీఎన్‌బీ బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లానని వివరించాడు.“ ఇంత పెద్దమొత్తంలో డబ్బు నా ఖాతాలో ఎలా వచ్చిపడిందో నేను చెప్పలేను. నేను రోజు కూలీగా పనిచేసుకుంటున్నాను. ఏదైనా కేసు పెడతారా లేక పోలీసులు కొడతారా అన్న భయంతోనే బతుకుతున్నాను. ఇంట్లో వాళ్లంతా ఏడుస్తున్నారు” అని మండల్ తన బాధను వివరించాడు. పాస్‌బుక్ తీసుకుని బ్యాంక్‌కు వెళ్తే రూ.100 కోట్లు పడడానికి ముందు కేవలం రూ.17 మాత్రమే ఉన్నాయని చెప్పారని తెలిపాడు. బ్యాంక్ అధికారులు తన ఖాతాను బ్లాక్ చేశారని, కేసు నమోదవ్వడంతో ఇంతకుమించి వివరాలు ఇవ్వలేమని బ్యాంక్ వాళు చెబుతున్నారని వాపోయాడు. ఈ డబ్బు ఎవరిదైతే వాళ్లు తీసుకోవచ్చునని, ఇంత డబ్బుతో తానేం చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా నసీరుల్లా మండల్ ముర్షిదాబాద్‌లోని బసుదెబ్‌పుర్ గ్రామానికి చెందిన వ్యక్తి. రోజు కూలీగా కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రూ.100 కోట్లు ఖాతాలో పడ్డ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్**

రామడుగురాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో కళాశాలలో ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్)జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం దానార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి ఇష్టానుసారంగా లక్షలాది రూపాయలు ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిలువు దోపిడీ చేస్తున్న సంబంధిత అధికారులు వారు ఇచ్చే ముడుపులకు ఆశపడి చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని మచ్చ రమేష్ ఆరోపించారు. అన్ని వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందాలంటే వారు ఉన్నత చదువులు చదువుకోవాలన్న అందరికీ విద్య సమానంగా అందించాలనే సామాజిక బాధ్యతతో రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల పైన విద్యారంగం పట్ల అనుభవం ఉన్న వ్యక్తులను మేధావులను విద్యార్థి సంఘాలను పిలిచి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ఈ టెక్నో ఒలంపియాడ్ ఇంటర్నేషనల్ ఐఐటీ ల పేరుతో విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ పాఠశాలలో అడ్మిషన్ చేయించుకుంటున్న విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు అర్థం కావడం లేదని అన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల దోపిడి చేస్తున్న అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై యాజమాన్యాలపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో విద్యాసంస్థలపై ప్రత్యక్ష దాడులు చేసి ఫీజుల దోపిడీని అడ్డుకుంటామని మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అడ్మిషన్ల పేర్లతో ఇబ్బంది పెట్టే స్కూల్స్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలి

**బిసి మహిళా నాయకురాలు మట్ట జయంతి డిమాండ్**

హైదరాబాద్ మే 26 అడ్మిషన్ల పేర్లతో తల్లితండ్రులను ఇబ్బంది పెట్టే స్కూల్స్ కి వెంటనే లైసెన్స్ రద్దు చేయాలని బిసి మహిళా నాయకురాలు మట్ట జయంతి డిమాండ్ చేసారు. తల్లిదండ్రుల కష్టపడి లక్షల రూపాయలు అప్పులు తెచ్చి మరి పిల్లల్ని చదివిస్తూ ఉంటే అధికంగా ఫీజు రూపంలో వసూలు చేస్తున్నటువంటి స్కూల్స్ కి మరియు కాలేజీలకు నోటీసు ఇవ్వాలని,ఐనా వారు వినని పక్షంలో వాళ్ల లైసెన్స్ రద్దు చేయాలన్నారు. పిల్లలు ప్రైవేట్ స్కూల్లో చదవాలి అనే ఉద్దేశంతో ఉన్న తల్లిదండ్రులు వడ్డీలకి డబ్బులు తెచ్చి మరీ చదివిస్తున్నారు కానీ అడ్మిషన్ల పేరిట లక్షలు వసూలు చేస్తున్నప్పటికీ కూడా వాళ్ళ ఆకలి తీరడం లేదు పిల్లల్ని ఇబ్బంది వాళ్లకి పనిష్మెంట్ ఇవ్వడం లాంటివి చేస్తూ ఉన్నారని ప్రశ్నించారు. పిల్లలకి ఇబ్బంది కలగకుండా కొత్త జీవో రావాలని, ఫీజులకు సంబంధించి తల్లిదండ్రులతో మాత్రమే మాట్లాడాలి చిన్న వయసులో పిల్లల్ని ఫీజుల గురించి ఇబ్బంది పెట్టి వాళ్ళ మనోభావాలు దెబ్బతీస్తే స్కూల్స్ గాని కాలేజ్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జయంతి డిమాండ్ చేసారు. చాలావరకు విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కూడా రాకపోవచ్చు ఈ మధ్యన చాలామంది ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులను చాలా మందిని చూసాం అలాంటి పరిస్థితి రాకుండా చూసుకోవాల్సిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానిది విద్యాశాఖ మంత్రి ఈ విషయంలో పూర్తి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఏఐతో మానవాళి మనుగడకు పెనుముప్పు : గూగుల్ మాజీ సీఈవో వార్నింగ్

న్యూఢిల్లీ : చాట్‌జీపీటీ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్‌కు విశేష ఆదరణ లభిస్తుండగా ఈ టూల్స్‌పై పరిశ్రమ దిగ్గజాలు మిశ్రమంగా స్పందిస్తున్నారు. ఏఐ టూల్స్‌తో కొలువుల కోత తప్పదని పలువురు హెచ్చరిస్తుండగా ఉత్పాదకత మెరుగవుతుందని మరికొందరు సమర్ధిస్తున్నారు. ఏమైనా ఏఐ రాకతో చాట్‌జీపీటీ వంటి టూల్స్‌పై టెక్ ప్రపంచంలో హాట్ డిబేట్ సాగుతోంది. గూగుల్ మాజీ సీఈవో ఎరిక్ ష్మిత్ కృత్రిమ మేధస్సు సాధనాల దుష్ప్రభావాలపై ప్రజలను హెచ్చరించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక అస్తిత్వ ప్రమాదాన్ని కలిగిస్తుంది, ఇది పలువురికి హాని తలపెట్టడమే కాదు పెద్దసంఖ్యలో ప్రజలను చంపేస్తుందని హెచ్చరించారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ సీఈవో కౌన్సిల్‌లో ఎరిక్ ష్మిత్ మాట్లాడుతూ ఏఐ పర్యవసానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మానవాళికి పెను ముప్పును కలిగిస్తుందని, పెద్ద సంఖ్యలో ప్రజలకు హాని తలపెట్టడం లేదా దీనిద్వారా మరణాలూ సంభవిస్తాయని స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీలో సరికొత్త లోపాలను ఏఐ వ్యవస్థలు కనిపెట్టే ప్రమాదం ఉందని, బయాలజీలో నూతన ఆవిష్కరణలకు బాటలువేస్తాయని అన్నారు.ఏఐతో మన అస్తిత్వానికే ముప్పు అనేది తన ఆందోళన అని చెప్పుకొచ్చారు. ఏఐతో ఎంతో మందికి హానికరమని ఇది మానవాళిని చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోసకారి వ్యక్తుల బారి నుంచి ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఎరిక్ ష్మిత్ కోరారు. ఏఐని ఆయుధంగా వాడటం లేదా దుష్ట పన్నాగాలకు దీన్ని సాధనంగా చేసుకోవడం నిరోధించేందుకు కఠిన నియంత్రణలు అవసరమని అన్నారు.



## బ్రిటన్ ప్రధాని నివాసం వైపు దూసుకొచ్చిన కారు.. గేట్లను ధ్వంసం చేసి

బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అధికారిక నివాసమైన లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్ గేటును ఓ వ్యక్తి కారు తో బలంగా ఢీ కొట్టాడు. బ్రిటన్ కాలమానం ప్రకారం.. గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అతి వేగంగా దూసుకొచ్చిన కారు ప్రధాని నివాసం, కార్యాలయం గేట్లను ధ్వంసం చేసింది. ఊహించని ఈ పరిణామంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది కారులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని పోలీసులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.ఈ ఘటన జరిగిన సమయంలో ప్రధాని రిషి సునాక్ తన కార్యాలయంలోనే ఉన్నారు. ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి హాజరయ్యేందుకు మరో మార్గం నుంచి ఆయన వెలుపలికి వెళ్లారు. కొద్ది సమయం వరకూ అధికారులెవరూ బయటకు రావొద్దని పోలీసులు ఆదేశించారు.కాగా, సాధారణంగా బ్రిటన్ ప్రధాని అధికారిక నివాసం 10 డౌనింగ్ స్ట్రీట్ వద్ద ఎప్పుడూ గట్టి బందోబస్తు ఉంటుంది. 1989లో ఐరిష్ రిపబ్లిక్ ఆర్మీ లండన్‌లో బాంబు దాడులక పాల్పడిన దృష్ట్యా ఇక్కడ భద్రతను పెంచారు. రక్షణ వ్యవస్థలో భాగంగా అక్కడ బలమైన ఇనుప గేట్లు ఏర్పాటు చేశారు. ఆ దేశ పార్లమెంట్‌కు ఇది చాలా దగ్గర మార్గం. దీంతో అక్కడ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే ఆ మార్గంలోకి వెళ్లేందుకు అనుమతిస్తారు. కాగా, తాజా ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా..? లేదా ఇంకేమైనా కారణాలున్నాయా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఇదిలా ఉండగా.. ఇటీవల అగ్రరాజ్యం అమెరికాలోని వైట్ హౌస్‌వైపు ఓ ట్రక్కు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. భవనం బయటి సైడ్‌వాక్ నుంచి అడ్డదారిలో వేగంగా దూసుకొచ్చిన ట్రక్కు శ్వేతసౌధం ఉత్తరభాగంవైపు భద్రత నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బారియర్స్‌ను ఢీకొట్టింది. ఆ తర్వాత రివర్స్ డైరెక్షన్‌లో వెనక్కి వచ్చి మరోసారి ఢీకొట్టింది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ట్రక్కును చుట్టుముట్టి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి నిందితుడు తెలుగు సంతతికి చెందిన కందుల సాయివర్షిత్ (19)గా పోలీసులు గుర్తించారు. జో బైడెన్‌ను హత్య చేయాలనే లక్ష్యంతోనే ఉద్దేశపూర్వకంగా ట్రక్కుతో దాడికి యత్నించినట్టు నిందితుడు సాయివర్షిత్ పోలీసులకు తెలిపాడు.


## వాగ్దానాలతో ప్రజలు మోసపోయారు

కొత్తపేట జగన్ చెప్పిన మాటలను ఇచ్చిన వాగ్దా నాలను నమ్మి ప్రజలు మోసపోయారని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చం నాయుడు అన్నారు.ఎన్టీఆర్ శతజయంతి ఉత్స వాల్లో భాగంగా కోనసీమ జిల్లాలో కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్ర టిడి పి ఉపాధ్యక్షులు కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానం దరావు ఆధ్వర్యంలో ఆయన అధ్యక్ష తన సమావేశం జరిగింది. సమావేశం లో కింజవరపు అచ్చం నాయుడు మాట్లాడుతూ నేర చరిత్ర కలిగినటువం టి జగన్ ను ప్రజలు ఎలా నమ్మారని ఆయన ప్రశ్నించారు.11 కేసుల్లో ముద్దాయిగా ఉండి 16 నెలలు జైలు శిక్ష అను భవించి వచ్చిన వ్యక్తి కల్లబొల్లి మాటల తో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆయన విమర్శించారు.ఆశతో ప్రజలు నమ్మి ఓటు వేయటం వలన ఈ రాష్ట్రా నికి తీరని అన్యాయం జరిగినదని ఆయన అన్నారు.2014, 2019 రాష్ట్రా నికి స్వర్ణయుగం లాంటిదని అభివృ ద్ధి ,సంక్షేమం ఫలాలు ప్రజలకు అందా యని ఆయన అన్నారు.చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవ టం ఈ రాష్ట్రానికి చారిత్రాత్మక అవస రం అని ఆయన అన్నారు.

# హార్ట్ ట్యూమర్స్ గురించి తెలుసుకోవలసిన విషయాలు!



మన శరీరంలో గుండె చాలా ముఖ్యమైన అవయవం. ప్రస్తుతం సమాజంలో చాలా మంది ప్రజలు గుండె జబ్బుల సమస్యలతో బాధపడుతున్నారు. ఈ ఆధునిక యుగంలో రోజు రోజుకు కొత్త ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అందులో గుండె సమస్య ఒకటి. హార్ట్ ట్యూమర్ అనేది గుండె కవాటాల అసాధారణ పెరుగుదల. ఈ కణితులు నిరపాయమైనవి లేదా నిరపాయమైనవి కావచ్చు. గుండె కణితులు రెండు రకాలు. వీటిలో: × ప్రాథమిక గుండె కణితులు × మెటాస్టాటిక్ గుండె కణితులు ప్రాథమిక గుండె కణితులు మరొక రకమైన గుండె కణితితో పోలిస్తే ఈ రకమైన కణితులు చాలా అరుదు. ప్రాథమిక గుండె కణితులు గుండెలో ఏర్పడతాయి మరియు వాటిలో ఎక్కువ భాగం నిరపాయమైన కణితులు. ప్రాథమిక గుండె కణితి అత్యంత సాధారణ రకం మైక్సోమా. మెటాస్టాటిక్ గుండె కణితులు మెటాస్టాటిక్ గుండె కణితులు మరొక అవయవం నుండి ఇవి ఉద్భవిస్తాయి. ఇది సాధారణంగా మూత్రపిండాలు, వక్షోజాలు, చర్మం లేదా ఊపిరితిత్తులుగా ప్రారంభమై గుండెకు వ్యాపిస్తుంది. అన్ని మెటాస్టాటిక్ కణితులు క్యాన్సర్ కణితులు. చాలా మంది ఈ రకమైన గుండె జబ్బులతో బాధపడుతున్నారు. సంకేతాలు? గుండె కణితులకు నిర్దిష్ట లక్షణాలు లేవు. ఒకరి శారీరక స్థితిని బట్టి, అవి తేలికపాటి లేదా తీవ్రమైన లక్షణాలను ప్రదర్శిమవుతాయి. ఈ లక్షణాలు ఇతర గుండె జబ్బుల లక్షణాలతో సమానంగా ఉంటాయి. గుండె ఆగిపోవడానికి ప్రధాన సంకేతాలు: × శ్వాస తీసుకోకపోవడం × అసాధారణ హృదయ స్పందన × తక్కువ రక్తపోటు × ఛాతీ నొప్పి × మైకము మరియు శారీరక అలసట చిన్న సంకేతాలు: × ఆకస్మిక బరువు తగ్గడం × కీళ్లలో నొప్పులు × కాలు వాపు మరియు ఉదర వాపు × జ్వరం లేదా దగ్గు × చర్మంపై కొద్దిగా ఎర్రటి మచ్చలు ంటబ గుండె కణితులకు కారణమేమిటి? 10% మంది రోగులకు గుండె జబ్బులకు వంశపారంపర్య కారణం ఉంది. గుండె కణితుల కారణాలు మనిషికి మనిషికి మారుతూ ఉంటాయి. కానీ గుండె కణితులకు సాధారణంగా ఆలోచించే కారణం రోగనిరోధక వ్యవస్థ యొక్క అసమర్థత మరియు శరీరం అసాధారణ పెరుగుదల కణితులకు దారితీస్తుంది. అదనంగా, రేడియేషన్, నిర్దిష్ట వైరస్లు, పొగాకు, నికోటిన్, బెంజీన్ మరియు వడదెబ్బలు కూడా గుండె కణితులకు కారణమవుతాయి. ఎలా కనుగొనాలి గుండె కణితులను గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే ఇది చాలా అరుదు మరియు దాని లక్షణాలు ఇతర గుండె జబ్బుల లక్షణాలతో కూడి ఉంటాయి. ప్రాథమిక గుండె కణితులను గుండె ఆగిపోవడం, అరిథ్మియా





లేదా వివరించలేని గుండె వైఫల్యం ఉన్నవారికి పరీక్షించడం ద్వారా నిర్ధారణ చేయవచ్చు. శరీరంలోని ఇతర ప్రాంతాలతో బాధపడుతున్నవారిలో గుండె ఆగిపోయే సంకేతాలు వ్యక్తమవుతున్నాయి. గుండె తదుపరి పరీక్షలో టైప్ ఎఎ గుండె కణితులు ఉన్నట్లు తెలుస్తుంది. గుండె కణితులను గుర్తించే పరీక్షలు: × రొమ్ము ఎక్స్-రే × ఎకోకార్డియోగ్రామ్ × హార్ట్ ఎంఆర్ఐ × కరోనరీ యాంజియోగ్రఫీ × రక్త పరీక్షలు × టోమోగ్రఫీ × ఎలక్ట్రో కార్డియోగ్రామ్ గుండె కణితులను ఎలా నివారించాలి? వంశపారంపర్యత, వయస్సు లేదా లింగం వంటి కొన్ని అంశాలు గుండె కణితుల కారణాన్ని మార్చలేవు. అయితే, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించే కొన్ని విధానాలను పాటించడం వల్ల గుండె కణితులు రాకుండా నిరోధించవచ్చు. ధూమపానం మానుకోండి చాలా గుండె జబ్బులకు ధూమపానం ఒక ప్రధాన కారణం. సిగరెట్లలోని నికోటిన్ గుండె కవాటాలను ప్రభావితం చేస్తుంది, ధమనుల గోడలలో ఫలకాలు సృష్టిస్తుంది మరియు గుండె కణితులను కలిగిస్తుంది. కాబట్టి ఈ చెడు అలవాటును వెంటనే వదిలించుకోవడానికి ప్రయత్నించండి.

రోజూ వ్యాయామం చేయండి రోజూ వ్యాయామం చేయడం వల్ల మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. ముఖ్యంగా రోజూ వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడం మరియు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం వంటివి చేసినప్పుడు, అన్ని రకాల అనారోగ్యాలు తొలగించబడుతాయి. తక్కువ పరిమాణంలో త్రాగాలి మద్యం శరీరానికి హానికరం. ఒకరికి ఎప్పుడైనా ఎక్కువగా తాగడం అలవాటు ఉంటే, అతను పెద్ద రిస్క్ తీసుకోవలసి ఉంటుంది. మీరు మీ మద్యపానాన్ని పూర్తిగా నివారించలేక పోయినప్పటికీ, మితంగా త్రాగాలి. తక్కువ పరిమాణంలో తాగడం వల్ల ఎటువంటి ప్రమాదం ఉండదు. ఎండలో ఎక్కువ ఉండకూడదు ఎండలో ఎక్కువగా ఉండటం వల్ల విటమిన్ డి పొందుతారని తెలుసు. అయితే దాని కోసం ఎక్కువ ఎండలో ఉండటం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి ఎక్కువ వడదెబ్బకు గురి అవుతారు. కాబట్టి ఎక్కువ సమయం ముఖ్యంగా ఉదయం 11గంటల తర్వాత ఎండలో ఉండకుండా దూరంగా ఉండండి.

## ఈ జ్యూస్ రోజూ తాగితే పొట్ట , అధిక బరువు అదృశ్యమవుతుంది!



ఈ జ్యూస్ రోజూ తాగితే పొట్ట , అధిక బరువు అదృశ్యమవుతుంది!నేడు చాలా మంది ఊబకాయం మరియు అధిక పొట్టతో బాధపడుతున్నారు. దీన్ని తగ్గించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. దానికి ఉత్తమమైన మార్గాలలో ఒకటి రసాలు. మీ పొట్ట కానీ, అధిక శరీర బరువు తగ్గించడంలో చాలా రసాలు సహాయపడతాయి. క్యారెట్ మరియు నారింజ రసం వాటిలోని ఉత్తమ రసాలలో ఒకటి. ఈ రెండింటినీ కలిపినప్పుడు, దానిలోని ప్రక్షాళన ఏజెంట్లు శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి మరియు బరువు పెరుగుటను తగ్గించటానికి సహాయపడతాయి.ఈ మిశ్రమం జ్యూస్ లో శరీరానికి అవసరమయ్యే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు మరియు ఇతర పోషకాలను అందిస్తుంది. విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ మరియు విటమిన్ కె వంటి కార్బోహైడ్రేట్లతో పాటు పొటాషియం, మెగ్నీషియం మరియు కాల్షియం వంటి ఖనిజాలు ఇందులో ఉన్నాయి. దీనిలో అధిక మొత్తంలో ఫైబర్ శరీరాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది.మరో వైపు ఆరెంజ్ ఫ్రూట్ చాలా రుచికరమైన పండు. ఇది అన్ని వయసుల వారు తినగలిగే పండు. నారింజ పండ్లలోని అవసరమైన పోషకాలు శరీరంపై దాడి చేసే గుండె జబ్బులు, క్యాన్సర్ మరియు జీర్ణశయాంతర సమస్యలు వంటి వివిధ వ్యాధులతో పోరాడగలవు. సరే,



ఇప్పుడు బరువు తగ్గడానికి క్యారెట్ మరియు నారింజ రసం ఎలా సహాయపడుతుందో చూద్దాం. బరువు తగ్గడంలో క్యారెట్లుబరువు తగ్గడంలో క్యారెట్లు

క్యారెట్‌లో డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గడానికి ఇది చాలా ముఖ్యమైనది. ఈ ఫైబర్ మంచి జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు శరీరం నుండి వ్యర్థాలను తొలగిస్తుంది. ఇంకా క్యారెట్ నాలుకపై ఉన్న టేస్ట్ బడ్స్ కూడా సంతృప్తిపరుస్తుంది మరియు రెండు భోజనాల మధ్య ఎక్కువ కేలరీలు తినకుండా నిరోధిస్తుంది.ఈ నారింజ-ఆకుపచ్చ కూరగాయ శరీరాన్ని శుభ్రపరుస్తుంది, జీర్ణ ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తుంది మరియు వ్యర్థాలను విడుదల చేసే శరీర సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, క్యారెట్లు సహజంగా మూత్రాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కాబట్టి, ఇది మూత్రపిండాల ద్వారా శరీరంలోని అదనపు ద్రవం బయటకు ప్రవహించేలా చేస్తుంది.కంటిన్యూకంటిన్యూక్యారెట్‌లో విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి మరియు కొవ్వులు మరియు కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి కేలరీలను బర్న్ చేసే మీ శరీర సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు వేగంగా బరువు తగ్గడానికి కారణమవుతాయి. గ్లూకోజ్, కొవ్వులు మరియు విటమిన్ బి 1, విటమిన్ బి 2 మరియు విటమిన్ బి 6 వంటి ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన విటమిన్లు కూడా ఉన్నాయి. ఇవి కండరాలలోని కొవ్వును కరిగించి, శరీర జీవక్రియను మెరుగుపరుస్తాయి మరియు బరువు పెరుగుటను తగ్గిస్తాయి.బరువు తగ్గడంలో ఆరెంజ్బరువు తగ్గడంలో ఆరెంజ్ఆరెంజ్ ఫ్రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు వివిధ వ్యాధులను నివారిస్తుంది. ఈ సిట్రస్ పండులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కణాలను రిఫ్రెష్ చేస్తాయి, గుండె ఆరోగ్యం మరియు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బరువు తగ్గడానికి నారింజ మీకు ఎలా సహాయపడుతుంది? నారింజ పండ్లలోని ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైబర్ వంటి శరీర జీవక్రియను పెంచి, అదనపు కేలరీలను బర్న్ చేస్తుంది మరియు శరీర బరువును తగ్గిస్తుంది. నారింజలో భాస్వరం, పొటాషియం, థియామిన్, విటమిన్ బి 6 మరియు ఫోలేట్ కూడా ఉంటాయి.క్యారెట్ మరియు నారింజ రసం యొక్క ఇతర ప్రయోజనాలుక్యారెట్



మరియు నారింజ రసం యొక్క ఇతర ప్రయోజనాలుక్యారట్ మరియు నారింజ రసం మిశ్రమం రోగనిరోధక వ్యవస్థ, కొలెస్ట్రాల్, తగ్గించడం రక్త క్యాన్సర్ను నివారించడం ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఔషధంగా పనిచేస్తుంది. కంటి ఆరోగ్యం, శరీరంలోని ఎముకలు బలంగా ఉండటానికి, నోటి ఆరోగ్య సంరక్షణ, చర్మం ఆరోగ్యాన్ని కాపాడుతుంది మరియు హృదయ వ్యాధి నియంత్రణను మెరుగుపరుస్తుంది.కొనసాగింపుకొనసాగింపుఈ రసంలో నారింజ రక్తపోటును నిర్వహించడానికి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, క్యాన్సర్‌ను నివారించడానికి, గాయాలను నివారించడానికి మరియు గాయాలను మాన్పడానికి, మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తుంది, గుండెపోటు మరియు రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది.కావలసినవి:ాకావలసినవి:× క్యారెట్లు - 2× ఆరెంజ్ - 1× నిమ్మకాయ - 1× అల్లం - 1-2 అంగుళాలు× నీరు - 1/4 కప్పు

తయారు చేసే విధానం:

తయారు చేసే విధానం:× ముందుగా క్యారెట్లు, నారింజ పండ్లను నీటిలో కడగాలి.× తరువాత క్యారెట్‌ను జ్యూసర్‌లో ముక్కలు చేసి రసం తీసుకోండి.× అప్పుడు ఆరెంజ్ ఫ్రూట్, జ్యూస్ రెండు ముక్కలు తీసుకొని రెండింటినీ కలపాలి.× అప్పుడు అందులో 1/4 కప్పు నీరు పోయాలి.× తరువాత పొట్ట మరియు బరువు తగ్గించే రసం సిద్ధం చేయడానికి 2-3 చుక్కల నిమ్మరసం కలపండి.

హెచ్చరికహెచ్చరికక్యారెట్ మరియు నారింజ రసం కలయికను జీర్ణ సమస్య ఉన్నవారు నివారించాలి. లేకపోతే, ఇది పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. కొన్నిసార్లు ఒకరు ఈ రసాన్ని ఒకేసారి ఎక్కువగా తాగుతారు, ఫలితంగా గుండెల్లో మంట, అధిక ఆమ్ల స్రావం మరియు మూత్రపిండాల సమస్యలు వస్తాయి.




## మీ జుట్టు ఎక్కువ సమయం స్మూత్ గా ఉండాలంటే

## ఈ 5 ఆహా?రాలు వాడండి




ప్రతి ఒక్కరూ రాపన్జెల్ లాంటి వెంట్రుకలతో ఆశీర్వదించబడరు కాని ఒకరు ఖచ్చితంగా ఒక రోజు అలా కావాలని కలలుకంటున్నారు. నేడు, మార్కెట్లో ఒక టన్ను హెయిర్ మాస్క్‌లు అందుబాటులో ఉన్నాయి కాని అవి రసాయనాలు మరియు కఠినమైన పదార్థాలతో నిండి ఉన్నాయి. ఈ కఠినమైన స్టోర్-కొన్న హెయిర్ మాస్క్ లతో మీ జుట్టు నరకం గుండా వెళ్ళే బదులు, సమానంగా లేదా మరింత ప్రభావవంతంగా ఉండే సహజ హెయిర్ మాస్క్‌లను వాడండి.5 కొన్ని కిచెన్ వస్తువులు మీ జుట్టు మీద అద్భుతాలు చేయగలవు. చికిత్సలు మరియు ఉత్పత్తులపై అదృష్టం ఖర్చు చేయకుండా బలమైన, సిల్కీ మరియు మృదువైన జుట్టు కలిగి ఉండటం హించుకోండి. మీరు క్రింద పేర్కొన్న అంశాలను సరిగ్గా ఉపయోగించుకుంటే అటువంటి సాఫ్ట్ అండ్ స్మూత్ గా సాధించవచ్చు. వాటిని హెయిర్ మాస్క్‌లుగా ఉపయోగించుకోండి మరియు మీ జుట్టుకు ఆరోగ్యకరమైన బూస్ట్ ఇవ్వండి. కాబట్టి, మరింత శ్రమ లేకుండా, నేరుగా జాబితాకు వెళ్దాం:సున్నితత్వం కోసం మీరు మీ జుట్టుకు పట్టించాల్సిన 5 ఆహార పదార్థాలు:

1. గుడ్డు1. గుడ్డుగుడ్లు జుట్టుకు రాయడం ఉత్తమమైనది, అవి సహజంగా మన జుట్టుకు షైన్‌ని ఇస్తాయని మన అమ్మమ్మ, అమ్మలు ఈ విషయం చెప్పడం మనమందరం వింటుంటాం. ఇది నిజం మరియు మీరు కూడా ప్రయత్నించాలి. గుడ్లలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది మరియు అవి మీ జుట్టుకు ప్రోటీన్‌ను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. అలాగే, గుడ్డు సొనలు మీ జుట్టుకు సహజంగా తేమ అందించగలవు కొవ్వు పదార్థం లెథిసిన్తో నిండి ఉన్నాయి. 2. పెరుగు5 2. పెరుగుపెరుగు మీ జుట్టుకు గొప్పగా ఉంటుంది. దీనిని కండీషనర్‌కు ప్రత్యామ్నాయంగా





ఉపయోగించవచ్చు. మీ జుట్టుకు తగిన మెరిసే మరియు సున్నితత్వాన్ని ఇవ్వడానికి పూర్తి పెరుగును వాడండి. 3. తేనె3. తేనెమీ జుట్టుకు గొప్ప ప్రయోజనాలను కలిగించే మరో ప్రాథమిక ఆహార పదార్థం తేనె. ఇది మీ జుట్టుకు అద్భుతమైన ఖనిజాలు మరియు విమిన్లు కలిగి ఉంటుంది. అలాగే, తేనె జుట్టుకు సమర్థవంతమైన మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుంది. 4. మయోన్నైస4. మయోన్నైస్మీ చర్మానికి మయోన్నైస్ అవసరం లేకపోవచ్చు, కానీ మీ జుట్టుకు ఖచ్చితంగా అవసరం. మాయోలో ఉన్న నూనెలు మీ నిస్తేజమైన మరియు కఠినమైన తంతువులను మృదువుగా మరియు ఉబ్బెత్తుగా ఉండటానికి సహాయపడతాయి. తలస్నానం చేయడానికి ముందు మీరు దీన్ని హెయిర్ మాస్క్‌గా ఉపయోగించవచ్చు. 5. అరటి5. అరటిఇంట్లో మృదువైన జుట్టును సాధించడానికి అరటిపండ్లు వాస్తవానికి ఉత్తమమైన ఆహార పదార్థాలలో ఒకటి. అవి ఖనిజాలు మరియు సిలికాతో నిండి ఉన్నాయి, ఇవి జుట్టును ఒత్తుగా మరియు ఆరోగ్యంగా పెరగడానికి సహాయపడతాయి. ఇది చవకైనది మరియు ప్రభావవంతమైనది



# వన్డే ప్రపంచకప్ జట్టులో జైశ్వాల్.. దినేష్ కార్తీక్ సంచలన వాఖ్యలు!



ఐపీఎల్-2023లో రాజస్తాన్ రాయల్స్ ప్లేఆఫ్స్‌కు చేరడడంలో విఫలమైనప్పటికీ.. ఆ జట్టు యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్ తన అద్భుత ప్రదర్శనతో అందరిని అకట్టుకున్నాడు. ఈ ఏడాది సీజన్‌లో యశస్వీ జైశ్వాల్ దుమ్మురేపాడు. ప్రతీ మ్యాచ్‌లోనూ రాజస్తాన్‌కు తనవంతు సహకారం అందించేవాడు. ఓవరాల్‌గా ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన జైశ్వాల్ 625 పరుగులు సాధించాడు. అతడి ఇన్నింగ్స్‌లలో ఒక సెంచరీతో పాటు ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జైస్వాల్ భారత జట్టు తరపున అంతర్జాతీయ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉంది. స్వదేశంలో ఆఫ్ఘానిస్తాన్‌తో జరగనున్న వన్డే సిరీస్‌లో జైశ్వాల్ చోటు దక్కనుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. అదే వేదికగా భారత వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్ జట్టులో కూడా అతడికి అవకాశం ఇవ్వాలని పలువురు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో జైశ్వాల్‌ను ఉద్దేశించి టీమిండియా వెటరన్ ఆటగాడు దినేష్ కార్తీక్ కీలక వాఖ్యలు చేశాడు. వన్డే వరల్డ్‌కప్ వంటి పెద్ద ఈవెంట్‌కు జైశ్వాల్‌ను ఎంపికచేయాలి అనడం తొందరపాటే అవుతుందని కార్తీక్ తెలిపాడు."వన్డే జట్టులోకి యశస్వీని ఇంత వేగంగా తీసుకోవాల్సిన అవసరం లేదు. అతడు అద్భుతమైన యువ ఆటగాడు. అతడికి ప్రస్తుతం కేవలం 21 ఏళ్లు మాత్రమే. జైశ్వాల్‌కు చాలా భవిష్యత్తు ఉంది. అతడొక స్పెషల్ ప్లేయర్. కాబట్టి అతడిని ముందు భారత టీ20 జట్టులో భాగం చేయండి. వచ్చే ఏడాది జరగున్న టీ20 ప్రపంచకప్ సమయానికి యశస్వీని సిద్దంచేయాలి. జట్టులో కుదురుకున్నాక అప్పుడు టీ20లు మాత్రమే కాకుండా వన్డేల్లో కూడా అవకాశం ఇవ్వాలి. కానీ అంతర్జాతీయ క్రికెట్ అన్నింటికంటే పూర్తి భిన్నంగా ఉంటుంది. చాలా ఒత్తిడి ఉంటుంది" అని ఐసీసీ రివ్యూ షోలో కార్తీక్ పేర్కొన్నాడు.

# ఐపీఎల్ ఫైనల్ టికెట్ల కోసం అభిమానుల అవస్థలు.. స్టేడియం వద్ద తొక్కిసలాట!




ఐపీఎల్-2023 ఫైనల్ అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియం దగ్గర గురువారం తొక్కిసలాట చోటు చేసుకుంది. టిక్కెట్ల కోసం భారీ సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో ఈ ఘటన జరిగింది. అయితే వాస్తవానికి ఫైనల్‌కు సంబంధించిన టికెట్లన్నీ ఆన్‌లైన్‌లోనే విక్రయించారు. ఆఫ్‌లైన్ టిక్కెట్‌ల విక్రయానికి సంబంధించి గుజరాత్ క్రికెట్ ఆసోషియేషన్ కూడా ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఆన్‌లైన్‌లో టిక్కెట్లను బుక్ చేసుకున్న వారు మాత్రం స్టేడియం బాక్స్ ఆఫీస్ వద్ద క్యూఆర్ కోడ్‌ను చూపించి తమ ఫిజికల్ టికెట్లను తీసుకోవాలి గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో తమ ఫిజికల్ టికెట్లను పొందేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో స్టేడియంకు తరలివచ్చారు. అయితే స్టేడియం వద్ద తక్కువ కౌంటర్‌లను ఏర్పాటు చేయడంతో ఈ గందరగోళం నెలకొంది. ఈ ఫైనల్ మ్యాచ్ కోసం ఫిజికల్ టిక్కెట్లను పొందేందుకు గురువారం(మే25) నుంచి శనివారం వరకు అవకాశం ఇచ్చారు. దీంతో గురువారం వేలాది మంది అభిమానులు తమ టిక్కెట్లు పొందేందుకు స్టేడియం బయట గుమిగూడారు. ఒకరినొకరు తోసుకుంటూ, కింద పడుతూ అభిమానులు నానా తంటాలు పడ్డారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకోవడంతో కాస్త ప్రశాంత వాతావారణం నెలకొంది. ఇక ఇదే వేదికలో శుక్రవారం గుజరాత్-ముంబై మధ్య క్వాలిఫియర్-2 జరగనుంది. కాబట్టి అభిమానులు ఫైనల్ మ్యాచ్ ఫిజికల్ టిక్కెట్లు పొందే అవకాశం లేదు. దీంతో మళ్లీ శనివారం ఉద్రిక్త వాతవారణం నెలకొనే ఛాన్స్ ఉంది. కాగా ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కానున్నట్లు తెలుస్తోంది. ఇక సీఎస్‌కేతో ఫైనల్లో తలపడబోయే జట్టు ఏదో శుక్రవారం (మే 26) తేలనుంది. ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటన్స్ మధ్య జరిగే రెండో క్వాలిఫయర్ విజేతతో చెన్నై ఫైనల్లో తలపడనుంది.

# డబ్ల్యూటీసీ 2021-23 ప్రైజ్‌మనీ వివరాలు ప్రకటించిన ఐసీసీ



డబ్ల్యూటీసీ 2021-23 ప్రైజ్‌మనీ వివరాలను భారత్-ఆస్ట్రేలియా మధ్య జూన్ 7న ప్రారంభంకానున్న ప్రతిష్టాత్మక ఫైనల్లో విజేతకు 1.6 మిలియన్ డాలర్ల ప్రైజ్‌మనీ దక్కనుండగా..రన్నరప్‌కు 800,000 డాలర్లు ప్రైజ్‌మనీ రూపంలో దక్కనున్నాయి. ఈ డబ్ల్యూటీసీ సీజన్ సైతం గత సీజన్‌లో లాగే 3.8 మిలియన్ డాలర్ల పర్స్ విలువ కలిగి ఉంది. తొలి స్థానంలో నిలిచే జట్టుకు 1.6 మిలియన్ డాలర్లు, రెండో స్థానంలో నిలిచే జట్టుకు 800,000 డాలర్లు?, మూడో స్థానంలో నిలిచిన దక్షిణాఫ్రికాకు 450,000 డాలర్లు, నాలుగో స్థానంలో నిలిచిన ఇంగ్లండ్‌కు 350,000 డాలర్లు, ఐదో ప్లేస్‌లో ఉన్న శ్రీలంకకు 200,000 డాలర్లు, ఆ తర్వాత ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో ఉన్న న్యూజిలాండ్, పాకిస్థాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్‌లకు తలో 100,000 డాలర్ల ప్రైజ్‌మనీ షేర్ చేయబడుతుంది.

# ముంబైతో కీలక పోరు.. గుజరాత్ జట్టులోకి స్టార్ బౌలర్! అతడు కూడా



ఐపీఎల్-2023లో క్వాలిఫియర్-2 సమరానికి రంగం సిద్దమైంది. అహ్మదాబాద్ వేదికగా ముంబై ఇండియన్స్‌తో గుజరాత్ టైటాన్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు మే28న అహ్మదాబాద్ వేదికగా చెన్నైసూపర్ కింగ్స్‌తో ఫైనల్ మ్యాచ్‌లో తలపడనుంది. ఇక క్వాలిఫియర్-1లో సీఎస్‌కే చేతిలో ఓటమి చవిచూసిన గుజరాత్.. ఎలాగైనా క్వాలిఫియర్-2లో విజయం సాధించి రెండో సారి ఫైనల్లో అడుగుపెట్టాలని భావిస్తోంది. మరోవైపు లక్నోపై విజయంతో గెలుపుజోష్‌లో ఉన్న ముంబై.. అదే జోరును గుజరాత్‌పై కొనసాగించి ఆరో సారి ఫైనల్‌కు చేరాలని యోచిస్తోంది. ఇక ఈ మ్యాచ్‌లో గుజరాత్ రెండు మార్పులతో బరిలోకి దిగనున్నట్లు సమాచారం. దసున్ షనక స్థానంలో ఐరిష్ పేసర్ జాషువా లిటిల్ తుది జట్టులోకి వచ్చే చాన్స్ ఉంది. అదే విధంగా దర్శన్ నల్కండే స్థానంలో యువ బ్యాటర్ సాయిసుదర్శన్‌ను తీసుకురావాలని గుజరాత్ మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ముంబై ఇండియన్స్ మాత్రం లక్నోపై ఆడిన టీమ్‌తో బరిలోకి దిగనున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ మ్యాచ్ శుక్రవారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కా న ుం ది. తు ి ది జట్లు(అంచనా)గుజరాత్ టైటాన్స్: శబ్‌మన్ గిల్, వృద్ధిమాన్ సాహా, సాయి సుదర్శన్, హార్దిక్ పాండ్యా, విజయ్ శంకర్, డేవిడ్ మిల్లర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, జాషువా లిటిల్, మహ్మద్ షమీ, నూర్ అహ్మద్ముంబై ఇండియన్స్: రోహిత్ శర్మ (కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), కామెరూన్ గ్రీన్, సూర్యకుమార్ యాదవ్, టిమ్ డేవిడ్, తిలక్ వర్మ, క్రిస్ జోర్డాన్, హృతిక్ షోకీన్, పీయూష్ చావ్లా, జాసన్ బెహ్రెన్‌డార్ఫ్, ఆకాష్ మధ్వల్

# ఆఫ్ఘాన్‌తో వన్డే సిరీస్.. భారత కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా! విధ్వంసకర ఓపెనర్ ఎంట్రీ

వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ముగిసిన అనంతరం భారత జట్టు.. స్వదేశంలో ఆఫ్ఘానిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. కాగా బిజీ షెడ్యూల్ కారణంగా ఈ సిరీస్ జరుగుతుందా లేదా అన్న సందేహాలు కలిగాయి. కానీ బీసీసీఐ మాత్రం ఈ సిరీస్‌ను నిర్వహించాలని మెగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆఫ్ఘాన్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టును ఎంపిక చేసే సెలక్షన్ కమిటీ పడినట్లు పలునివేదికలు పేర్కొంటున్నాయి. ఈ సిరీస్‌కు టీమిండియా రెగ్యూలర్ కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్ లకు రెస్ట్ ఇవ్వాలని బోర్డు భావిస్తున్నట్లు పీటీఐ తన రిపోర్టులో పేర్కొంది. భారత జూనియర్ జట్టును సెలకర్లు ఎంపిక చేయనున్నట్లు సమాచారం. ఈ సిరీస్‌లో భారత కెప్టెన్సీ పగ్గాలు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు అప్పజెప్పే ఛాన్స్ ఉంది. అదే విధంగా ఐపీఎల్-2023లో అదరగొట్టిన రాజస్తాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్ అంతర్జాతీయ అరంగేట్రం చేయనున్నట్లు తెలుస్తోంది. ఆఫ్ఘాన్ సిరీస్‌కు జైశ్వాల్ సెలక్టర్లు ఎంపిక చేసే ఛాన్స్ ఉంది అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. అదే విధంగా సీఎస్‌కే తరపున దుమ్మురేపుతున్న ఓపెనర్ రుతురాజ్‌కు గైక్వాడ్‌కు కూడా సెలక్టర్లు పిలుపునివ్వనున్నట్లు సమాచారం. ఇక ఆఫ్ఘాన్ సిరీస్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ ఇంకా వెల్లడించలేదు. ఈ సిరీస్ జూన్ మధ్యలో జరిగే ఛాన్స్ ఉంది. ఈ సిరీస్ ముగిసిన అనంతరం భారత జట్టు విండీస్ పర్యటనకు వెళ్లనుంది.




# ఐపీఎల్‌లో 18.50 కోట్లు పెడితే ఏం చేయలేకపోయాడు.. అక్కడికి వెళ్లగానే..?

ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర (2023లో రూ. 18.50 కోట్లు) పలికిన ఆటగాడిగా రికార్డు సృష్టించిన పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ సామ్ కర్రన్.. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న టీ20 బ్లాస్ట్‌లో చెలరేగిపోయాడు. నిన్న (మే 25) మిడిల్‌సెక్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మెరుపు అర్ధశతకంతో విరుచుకుపడిన సామ్ (47 బంతుల్లో 68; 7 ఫోర్లు, 2 సిక్సర్లు).. అన్న టామ్ కర్రన్ (33 బంతుల్లో 50; 8 ఫోర్లు) సహకారంతో తన జట్టు సర్రేను గెలిపించాడు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన సర్రే.. నిర్ణీత



20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేయగా.. ఛేదనలో తడబడిన మిడిల్‌సెక్స్.. విల్ జాక్స్ (3/17), గస్ అట్కిన్సన్ (3/20), సునీల్ నరైన్ (2/37), సీన్ అబాట్ (1/22) ధాటికి 14.5 ఓవర్లలో 126 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. మిడిల్‌సెక్స్ ఇన్నింగ్స్‌లో మ్యాక్స్ హోల్డెన్ (43), పీటర్ మలాన్ (30), జాన్ సిమ్సన్ (15), జో క్రాక్నెల్ (12) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. బంతితో ఇరగదీసిన విల్ జాక్స్ బ్యాటింగ్‌లోనూ (22 బంతుల్లో 43; 6 ఫోర్లు, 2 సిక్సర్లు) సత్తా చాటి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. కాగా, ఈ మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్ విన్యాసాలు కనబర్చి, తన జట్టులో గెలుపులో కీలకపాత్ర పోషించిన సామ్ కర్రన్‌పై కొందరు భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలలో కూడా ఊహించని సొమ్మునిచ్చిన ఐపీఎల్‌లో ఏం చేయలేకపోయాడు కానీ, సొంత దేశ లీగ్‌లో మాత్రం ఇరగదీస్తున్నాడని మండిపడుతున్నారు. ఐపీఎల్ 2023లో 18.50 కోట్లు పెడితే ఒక్క మ్యాచ్‌లో కూడా పంజాబ్‌ను గెలిపించలేకపోయిన సామ్.. టీ20 బ్లాస్ట్‌లో వచ్చీ రాగానే అన్న సహకారంతో తన జట్టును గెలిపించుకున్నాడని ధ్వజమెత్తుతున్నారు. ఐపీఎల్-2023లో 14 మ్యాచ్‌లు ఆడిన సామ్ కర్రన్.. 27.60 సగటున, 135.96 స్ట్రయిక్ రేట్‌తో ఒక్క హాఫ్ సెంచరీ సాయంతో 276 పరుగులు చేశాడు. అలాగే 10 వికెట్లు కూడా పడగొట్టాడు.






# విరూపాక్ష కథ మార్చేసిన సుకుమార్..!



మెగా హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన విరూపాక్ష చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీ ద్వారా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించిన విరూపాక్ష చిత్రం ఓటీటీ లో కూడా భారీ వ్యూస్ ను దక్కించుకుంటున్నట్లుగా తెలుస్తోంది.ఈ సినిమాకి సుకుమార్ శిష్యుడు కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహించాడు. సుకుమార్ ఈ సినిమా యొక్క నిర్మాణ భాగస్వామిగా ఉన్న విషయం తెల్సిందే. తాజాగా దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సినిమా కథ మరియు స్క్రీన్ ప్లే గురించి కార్తీక్ వర్మ దండు చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టి ని ఆకర్షిస్తున్నాయి.మొదట తాను కథను రాసుకున్న సమయంలో సినిమాలో శ్యామల పోషించిన పార్వతి పాత్ర మెయిన్ విలన్ గా అనుకున్నాను. అయితే కథ ను గురువు గారు సుకుమార్ గారికి చెప్పిన సమయంలో విలన్ మరింత స్ట్రాంగ్ గా ఉంటే బాగుంటుందని అన్నారు. అందుకే కథలో మార్పులు చేసి స్క్రిప్ట్ ను మరింతగా మెరుగ్గా రాశాను అన్నాడు.సుకుమార్ చెప్పినట్లుగా కథను మార్చడంతో పాటు స్క్రీన్ ప్లే లో మార్పులు చేయడం వల్ల ఇప్పుడు విరూపాక్ష సినిమాకు ఈ స్థాయి ఆధరణ దక్కింది. సుకుమార్ తన శిష్యులు చేస్తున్న ప్రతి సినిమా స్క్రిప్ట్ విషయంలో సలహాలు సూచనలు చేస్తున్న కారణంగా వారి సినిమాలు భారీ విజయాలను సొంతం చేసుకుంటున్నాయి.ముందు ముందు రాబోతున్న సుకుమార్ శిష్యులు కూడా తప్పకుండా భారీ విజయాలను సొంతం చేసుకుంటారనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# 'పుష్ప' కమెడియన్ తో మైత్రీ సాహసం మెచ్చుకోవాల్సిందే!




'పుష్ప' తర్వాత నీ జీవితం మారిపోతుంది మచ్చ అని బన్నీ అన్నాడు. అన్నట్లుగానే నటుడు కేశవ( జగదీష్ ప్రదీప్ భండారీ) జీవితం అనూహ్యమైన టర్నింగ్ తీసుకుంది. ఒక్క హిట్ తో పాన్ ఇండియాలో ఫేమస్ అయ్యాడు. చిత్తూరు యాసలో 'మచ్చ మచ్చ' అంటూ అందరి నోట్లో తలలో నాలుకలా మారిపో యాడు. నటుడు గా బిజీ అయిపోయాడు. 'పుష్ప' సక్సెస్ తో వరుసగా అవకాశాలు అందుకున్నాడు.'పిక్ పాకెట్'.. 'విరాట పర్వం'.. 'బుట్టబొమ్మ' లాంటి సినిమాలు చేసాడు. ఇంకా రెండు సినిమాలు సెట్స్ లో ఉన్నాయి. ఇప్పుడు ఏకంగా మైత్రీమూవీ మేకర్స్ బ్యానర్లో తానే హీరోగా ఓ సినిమానే చేస్తున్నాడు. జగదీష్ ప్రదీప్ భండారి ప్రధాన పాత్రలో మైత్రీ బ్యానర్ సత్తిగాని రెండెకరాలు అనే సినిమా తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇలా ఓ పెద్ద నిర్మాణ సంస్థలో భాగం అవ్వడం అంటే చిన్న విషయం కాదు.ఇప్పుడున్న పోటీలా ఇలాంటి సంస్థలో అవకాశం దక్కించుకోవడం అంటే! అదృష్టవంతుడనే అన్నాలి. టాలీవుడ్ లో ఎంతో మంది సక్సెస్ ఫుల్ కమెడియన్స్ ఉన్నారు. అదే బ్యానర్లో ఎన్నో సినిమాలు చేసిన వారు ఉన్నారు. కానీ వాళ్లెవ్వరికీ రాని అవకాశం జగదీష్ కి రావడం విశేషం. కేవలం పుష్ప సినిమాతో వచ్చిన అవకాశంగానే దీన్ని భావించాలి. అందులో కేశవ టైమింగ్ తోనే ఇంతవరకూ రాగలిగాడు.అతడి నేచురల్ పెర్ఫార్మెన్స్ అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. మైత్రీ బ్యానర్ ని ఏకంగా సినిమా చేసే వరకూ తీసుకొచ్చింది. ఈ చిత్రాన్ని నేరుగా ఓటీటీలో రిలీజ్ చేస్తున్నారు. పూర్తిగా కంటెంట్ బేస్డ్ చిత్రంలో కనిపిస్తుంది. డార్క్ కామెడీ మేళ వించి రూపొందించిన చిత్రమిది. ఇటీవల ఈ జానర్ చిత్రాలకు మంచి డిమాండ్ ఉంటుంది. 'బలగం' ఇదే తరహాలో పెద్ద విజయం సాధించింది. మరి మైత్రీ సాహసం ఎలాంటి ఫలితాలు సాధిస్తుందో చూడాలి.

# జపాన్గా సర్ప్రైజ్ చేసిన కార్తి





ఇప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో కూడా మార్కెట్ను ఏర్పరచుకున్న దక్షిణాది హీరోలు చాలా మందే ఉన్నారు. వాళ్లంతా తమ చిత్రాలను నేరుగా మన దగ్గర కూడా విడుదల చేస్తున్నారు. అలాంటి వారిలో కోలీవుడ్ స్టార్ హీరో కార్తి ఒకడు. సుదీర్ఘ కాలంగా తెలుగు మార్కెట్పై ఫోకస్ చేస్తోన్న అతడు.. ఇక్కడ కూడా మంచి విజయాలను అందుకుంటూ దూసుకుపోతోన్నాడు.రిజల్ట్తో ఏమాత్రం సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసే కార్తి.. ఇప్పుడు 'జపాన్' అనే మూవీలో నటిస్తోన్నాడు. ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్గా రాబోతున్న ఈ చిత్రాన్ని 'జోకర్' ఫేం రాజు మురుగన్ తెరకెక్కిస్తున్నాడు. కార్తి 25వ చిత్రంగా వస్తున్న దీనికి సంబంధించిన చాలా వరకూ షూటింగ్ ఇప్పటికే పూర్తైంది. మిగిలిన దాన్ని కూడా త్వరలోనే కంప్లీట్ చేయనున్నారు.క్రేజీ కాంబినేషన్లో రాబోతున్న 'జపాన్' మూవీకి సంబంధించిన గ్లింప్స్ వీడియోను కార్తి పుట్టినరోజు సందర్భంగా తాజాగా విడుదల చేశారు. ఇందులో ఈ కోలీవుడ్ హీరో ఉంగరాల జుట్టు రగ్గడ్ ఫేస్తో సరికొత్త లుక్లో కనిపించాడు. అలాగే అతడి బాడీ లాంగ్వేజ్ కూడా విభిన్నంగా ఉంది. ముఖ్యంగా కార్తి డైలాగ్ డెలివరీ కూడా గతంలో ఎన్నడూ చూడని విధంగా ఆకట్టుకునేలా ఉంది.ముఖ్యంగా ఈ గ్లింప్స్లో కార్తి చేస్తోన్న 'జపాన్' పాత్రను బాగా ఎలివేట్ చేసి చూపించారు. ఇందులో చూపించిన విజువల్స్ వచ్చిన బ్యాగ్రౌండ్ స్కోర్ సరిగ్గా సరిపోయాయి. దీంతో ఈ వీడియోకు అన్ని వర్గాల వాళ్ల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. దీంతో ఇది చాలా తక్కువ సమయంలోనే వైరల్ అవుతోంది. ఈ గ్లింప్స్ మాత్రం సినిమాపై అంచనాలను అమాంతం పెంచిందనే చెప్పాలి.కార్తి హీరోగా నటిస్తోన్న 'జపాన్' మూవీని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్పై ఎస్ఆర్ ప్రకాష్ బాబు ఎస్ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో అను ఇమాన్యుయేల్ హీరోయిన్గా నటిస్తోండగా సునీల్ కీలక పాత్రను చేస్తున్నాడు. ఇక ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ ఇస్తుండగా.. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్గా విజయ్ మిల్టన్ సినిమాటోగ్రాఫర్గా చేస్తున్నారు.

# రూ.12 లక్షల సూపర్ బైక్ గిఫ్ట్ గా ఇచ్చిన స్టార్ హీరో



ఈ మధ్య కాలంలో తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ సినిమాలతో కంటే కూడా ఎక్కువగా బైక్ రైడింగ్ మరియు దేశ వ్యాప్తంగా ఆయన నిర్వహిస్తున్న ట్రిప్ గురించే ఎక్కువ వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఆయన దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ ఒక భారీ రైడ్ ను ప్లాన్ చేసిన విషయం తెల్సిందే.అజిత్ తో ఎక్కువ రైడ్స్ లో పాల్గొనే వారిలో సుగత్ ఒకరు. అజిత్ చేసిన ఎన్నో సాహసోపేత రైడ్స్ లో సుగత్ ముందు ఉంటాడు అని తమిళ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇప్పుడు ఆ సుగత్ కోసం అజిత్ ఏకంగా రూ.12 లక్షల రూపాయల విలువైన సూపర్ బైక్ ను గిఫ్ట్ గా ఇచ్చాడట. ఆ ఃఓచి సూపర్బైక్ ని అజిత్ నుండి బహుమానంగా పొందిన సుగత్ చాలా సంతోషంగా సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించాడు.సుగత్ తన ఇన్ స్టా గ్రామ్ ఖాతా ద్వారా తన సంతోషాన్ని పంచుకున్నాడు. ఇటీవల నేపాల్మ రియు భూటాన్ రైడ్ ను పూర్తి చేసిన అజిత్ కుమార్ వెంటనే సుగత్ కూడా ఉన్నాడు.గత కొంత కాలంగా సుగత్ డ్యూక్ 390 బైక్ ను నడుపుతున్న సుగత్ తాజాగా ఃఓచి సూపర్బైక్ ని బహుమానంగా పొందడంతో ఆయన ఫాలోవర్స్ మరియు అజిత్ అభిమానులు అభినందనలు తెలియజేస్తున్నారు.బైక్ రైడింగ్ లో నేను అజిత్ గారితో ఎన్నో ట్రిప్ కు వెళ్లాను. అవి నా జీవితంలో గుర్తుండి పోయే మధుర క్షణాలు. ఇప్పుడు ఆయన నుండి ఈ సూపర్ బైక్ ను పొందడం అంతకు మించిన సంతోషం అన్నట్లుగా సుగత్ పేర్కొన్నాడు.ఇటీవలే అజిత్ ఔత్సాహిక రైడర్స్ కోసం అంటూ ఒక కంపెనీ కూడా ప్రారంభించబోతున్నాడు. అందులో భాగంగా రైడ్ పై ఆసక్తి ఉన్న వారికి గైడ్స్ ను ఏర్పాటు చేస్తారు. త్వరలోనే ఈ సేవలు అందుబాటులోకి రాబోతున్నాయి. ఇక అజిత్ సినిమాల్లో కూడా బిజీ బిజీగా ఉన్నాడు.

# ఎన్.టి.ఆర్ కి సొంత ఫ్యాన్ బేస్ లేదా..?



నందమూరి ఫ్యామిలీ నుంచి వచ్చిన జూనియర్ ఎన్.టి.ఆర్ తన మార్క్ నటనతో ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తున్నాడు. నందమూరి ఫ్యాన్స్ సపోర్ట్ తో స్టార్ గా ఎదిగి తనకు తానుగా కొంత సెపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పరచుకున్నాడు.ఎంత నందమూరి హీరో అయినా కొన్ని విషయాల్లో కొంతమంది నందమూరి ఫ్యాన్స్ ఎన్.టి.ఆర్ మీద అనవసరమైన కామెంట్స్ తో టార్గెట్ చేస్తున్నారు. అంతకుముందు పరిస్థితి ఎలా ఉన్నా రీసెంట్ గా సీనియర్ ఎన్.టి.ఆర్ శత జయంతి వేడుకలకు జూనియర్ ఎన్.టి.ఆర్ అటెండ్ అవ్వకపోవడంతో మరోసారి నందమూరి ఫ్యాన్స్ లో చీలిక స్పష్టంగా కనిపిస్తుంది. ఎన్.టి.ఆర్ ని టార్గెట్ చేస్తూ కొందరు నందమూరి ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తుండగా వారితో డిఫెండ్ చేస్తున్నారు ఎన్.టి.ఆర్ ఫ్యాన్స్. ఇదంతా చూస్తున్న కొందరు అసలు ఎన్.టి.ఆర్ కి సెపరేట్ ఫ్యాన్ బేస్ లేదా కేవలం నందమూరి ఫ్యాన్స్ సపోర్ట్ వల్లే అతను స్టార్ అయ్యాడా అంటే.. అవును ఎన్.టి.ఆర్ కెరీర్ తొలినాళ్లలో నందమూరి ఫ్యాన్స్ మాత్రమే తారక్ ని ఎంకరేజ్ చేశారు. ఈ క్రమంలో తారక్ ఖాతాలో మంచి సినిమాలు పడటం అతను స్టార్ క్రేజ్ తెచ్చుకోవడం జరిగింది. ఇక తన నటనా ప్రతిభతో తనకంటూ కొంత ఫ్యాన్ బేస్ ని ఏర్పరచుకున్నాడు తారక్.ఇక ఎటొచ్చి ఏదైనా రాజకీయ పరమైన విషయాలు ప్రస్తావన వచ్చినప్పుడు మాత్రమే జూనియర్ ని వేరు చేయడం.. ఇలా అతన్ని టార్గెట్ చేయడం లాంటివి జరుగుతున్నాయి. సీనియర్ ఎన్.టి.ఆర్ శతజయంతి వేడుకలకు తారక్ పాల్గొనక పోవడానికి ప్రత్యేక కారణాలు ఏమి లేవని తెలుస్తున్నా కావాలనే జూనియర్ ఆ ఈవెంట్ ని స్కిప్ చేశాడు అన్నట్టుగా కొందరు నందమూరి ఫ్యాన్స్ అంటున్నారు. ఒకే ఫ్యామిలీకి చెందిన ఫ్యాన్స్ ఇలా సోషల్ మీడియాలో చేస్తున్న ఈ హడావిడి కచ్చితంగా మిగతా ఫ్యాన్స్ కి అవకాశం ఇచ్చినట్లు అవుతుంది.కలవాల్సిన టైం వచ్చినప్పుడు.. కలవాలని అనుకున్నప్పుడు వారంతా కలుస్తారు. అయినా వారి మధ్య ఎలాంటి విభేదాలు లేవని చాలాసార్లు ప్రూవ్ అయ్యింది. కానీ మళ్లీ మళ్లీ ఏదో ఒక విషయంపై జూనియర్ ని టార్గెట్ చేయడం తారక్ ఫ్యాన్స్ ని హర్ట్ చేస్తుంది.మరి ఈ గొడవలకు ఎప్పుడు ఫుల్ స్టాప్ పడుతుంది అన్నది తెలియదు కానీ నందమూరి ఫ్యాన్స్ లో ఈ చీలిక మాత్రం కచ్చితంగా ఎవరికీ మంచిది కాదని చెప్పొచ్చు.

# చిన్న సినిమాకు మహేష్ భరోసా.!

ఈ మధ్యకాలంలో పెద్ద సినిమాల కంటే చిన్న సినిమాలే ఎక్కువ సత్తా చాటుతున్నాయి. ఎలాంటి ఎక్స్ పెక్టేషన్స్ లేకుండా థియేటర్ కి వచ్చి ప్రేక్షకుల మనసు దోచేస్తున్నాయి. పెద్ద సినిమాల్లో హీరో రెమ్యూనరేషన్ అంత కూడా లేకుండానే ఈ సినిమాలు తీస్తున్నా ఆ తర్వాత కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఇప్పుడు ఈ జాబితాలోని మేము ఫేమస్ సినిమా కూడా చేరబోతోంది.ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చేది ఈ నెల 26వ తేదీన. కానీ ఈ రోజు ముందుగా ప్రీమియర్ షో వేశారు. ఆ ప్రీమియర్స్ చూసిన వారంతా ఆహా.. అనేస్తున్నారు. మూవీపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా ఈ మూవీ అద్భుతం అని కామెంట్ చేశాడంటనే అర్థం చేసుకోవచ్చు. మహేష్ అంత తొందరగా ఏ మూవీకి కాంప్లిమెంట్ ఇవ్వడు. ఇచ్చాడంటే అది బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయం.తాజాగా మహేష్ తన ట్విట్టర్ లో ఈ మూవీ గురించి ప్రస్తావించారు. మేము ఫేమస్ సినిమా చూశానని చాలా అద్భుతంగా ఉందని ఆయన ట్వీట్ చేయడం విశేషం. హీరో డైరెక్షన్ నటీనటుల నటన అద్భుతమని ఆయన ఈ మూవీపై పొగడ్తల వర్షం కురిపించారు. ముఖ్యంగా హీరో కమ్ డైరెక్టర్ సుమంత్ ప్రభాస్ టాలెంట్ కి మహేష్ ఫిదా అయిపోయారు.అదే విషయాన్ని ఆయన చెప్పడం గమనార్హం. నిజానికి ఫస్ట్ నుంచి ఈ మూవీ టీం తమ సినిమా పట్ల చాలా కాన్ఫిడెన్స్ తో ఉంది. ఇక మహేష్ ట్వీట్ తో అది మరింత డబుల్ అయ్యింది. మహేష కాంప్లిమెంట్ తో ఈ మూవీకి ప్రేక్షకులు క్యూలు కట్టే అవకాశం ఎక్కువగా ఉంది.ఇదిలా ఉండగా ఇప్పటికే ఈ మూవీ ప్రమోషన్స్ చాలా డిఫరెంట్ గా చేశారు. చాలా మంది సెలబ్రెటీలు ప్రమోట్ చేయడంతో మూవీ నేం ప్రేక్షకులకు చాలా తొందరగా చేరువైంది. దాదాపు జనాలకు కూడా ఈ మూవీపై పాజిటివ్ ఫీల్ వచ్చేసింది. అది కూడా సినిమాకి ప్లస్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.

## పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు



నంద్యాల మా ప్రతినిధి మే 26. విభారె న్యూస్ : స్థానిక పట్టణంలో శుక్రవారం నాడు నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మీనారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తో కలసి ఆర్టీసీ బస్టాండ్. ఎస్ బి కాలనీ. ఎమ్ ఎస్ నగర్ . పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లపై ఎక్కడ ఆలసత్వం ప్రదర్సించ వద్దని సూచించారు.. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మీనారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది . సచివాలయ సిబ్బంది ఉన్నారు .

## 23 వ వార్డు కు 104 పట్టాలు.



నంద్యాల మా ప్రతినిధి మే 26 విభారె న్యూస్ '- నూనెపల్లి 23వ సచివాలయంలో శుక్రవారం నాడు 104 మంది లబ్ధిదారులకు కౌన్సిలర్ రాజ్యలక్ష్మి. వైసీపీ పార్టీ ఇన్చార్జి . పార్థసారథి సచివాలయ అడ్మిన్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.. లబ్ధిదారులు మాట్లాడుతూ మా సొంత ఇంటి కల నెరవేర్చిన సీఎం జగనన్న గారికి అలాగే మన నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. మళ్లీ మళ్లీ మాకు ఈ ప్రభుత్వమే కావాలి మాకు సీఎంగా జగన్మోహన్ రెడ్డి రావాలని. అలాగే నంద్యాల ఎమ్మెల్యేగా శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని వారి ఆనందాన్ని అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్ ఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు.



నంద్యాల మా ప్రతినిధి మే 26 విభారె న్యూస్ :-. . ప్రపంచ పర్యావరణ దినోత్సవ అవగాహన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నంద్యాల పట్టణంలోని 37 వార్డు సచివాలయం నందు వార్డు ప్రజలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఇక ఆవశ్యకతను మన యొక్క పర్యావరణన్ని మనం కాపాడుకోవాల్సినటువంటి విషయాలను, హౌసింగ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజలకు వాలంటరీలకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో 37వ వార్డ్ సచివాలయ సిబ్బంది వాలంటరీలు ప్రజలు పాల్గొన్నారు . సచివాలయ సిబ్బంది మరియు ప్రజల చేత పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. .

## శానిటేషన్ పై అశ్రద్ధ చూపొద్దు

**రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్.**

నంద్యాల మా ప్రతినిధి మే 26 విభారె న్యూస్ :- మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సచివాలయ సిబ్బంది తో శానిటేషన్ పై అశ్రద్ధ చూపొద్దని కమిషనర్ రవి చంద్రా రెడ్డి అన్నారు.. కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ సిబ్బందితో ప్రభుత్వానికి రావాల్సిన రాబడిని కచ్చితంగా వసూలు చేయాలని సూచించారు. మరియు ప్రతి శుక్రవారం నాడు శానిటేషన్ పై శ్రద్ధ చూపాలని .సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు ఈ మీటింగ్ లో మునిసిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి , మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. , మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన బందోబస్తు



కర్నూలు (మే 26: విభారే న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలోకట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్ కుమార్,కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీన సీఎంజగన్ మోహన్ రెడ్డి పత్తికొండ రాక సందర్భంగా శుక్రవారం సభా ప్రాంగణం వద్దజరుగుతున్న ఏర్పాట్లను డీఐజీ సెంథిల్ కుమార్, ఎస్పీ కృష్ణకాంత్, ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిలు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న పత్తికొండకుసీఎం జగన్ మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో భద్రతపరంగా పగడ్బంది ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పత్తికొండ సెయింట్ జోషఫ్ స్కూల్లోరైతుభరోసా కార్యక్రమం జరగనున్న సందర్భంగా హెలీప్యాడ్, పోలీసు బందోబస్తు, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలు అడిగితెలుసుకొని, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సీఎం బహిరంగసభకు వచ్చే ముఖ్యమైన రహదారులను, రూట్ బందోబస్తును పరిశీలించారు. పోలీసు అధికారులు, సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలు,సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రజనీ, ఆర్డీవో మోహన్ దాస్, తహసీల్దార్ విష్ణుప్రసాద్, సీఐలు ప్రసాద్,ఆదినారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

# గతంలో సిబిఐ కేసులు ఎదుర్కొన్నవారు ఎవరూ ఇలా వ్యవహరించలేదు




**రాష్ట్ర పోలీసు సిబిఐ అధికారులను ఛాలెంజ్ చేసి రాష్ట్ర పోలీసు శాఖ,కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ని చేతగాని దద్దమ్మలను చేశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ విమర్శించారు**

కర్నూలు, మే 26విభారె న్యూస్ :జిల్లా కేంద్రంలోని కర్నూల్ సిపిఐ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. మాజీ ఎంపీ వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో విచారణ ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కడప పోలీసులతోపాటు ఆయన అనుచరులు కార్యకర్తలతో కర్నూల్ లో మాకం వేసి కర్నూల్ పోలీసు, సిబిఐ అధికారులకు చాలెంజ్ విసిరే దాకా వెళ్లారంటే వెనక ఉన్న అదృశ్య శక్తి ఎవరో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. వార్త కవరేజ్ కి వచ్చిన జర్నలిస్టులపై దాడి చేసిన వైసీపీ గుండాలను పట్టించుకోకుండా వైయస్ అవినాష్ రెడ్డి కడప నుంచి తెచ్చుకున్న పోలీసులకు ఆయన అనుచరులకు కర్నూలు పోలీసులు కాపలాదారులుగా మారి రక్షణ కల్పించారని ఎద్దేవా చేశారు. ఆంధ్రజ్యోతి విలేఖరి వెంకటేశు ఈ టీవీ ప్రతినిధి రామకృష్ణారెడ్డి ఆర్టీవో ప్రతినిధి నాగేష్ కెమెరామెన్ చంద్రశేఖర్ లను కడప పులివెందుల గుండాలు సమీప హోటల్లోకి తీసుకెళ్లి షట్టర్లు వేసి విచక్షణారహితంగా కొట్టడం దారుణం అన్నారు. ఈ ఘటనపై జర్నలిస్ట్ సంఘాల నేతలు జర్నలిస్టులపై దాడికి పాల్పడిన గుండాలపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఫిర్యాదు చేసిన వారిపై ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం విచారకరమన్నారు. కర్నూలు టౌన్ సిఐ వైయస్ అవినాష్ రెడ్డి తల్లి ఆరోగ్యం మెరుగుపడిందని బయట మాట్లాడారని వయసు అవిదాస్ రెడ్డి అనుచరుడు బండ బూతులు తిట్టారని, అయినా వారిపై ఎలాంటి కేసు లేదన్నారు. పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్న సిఐకే రక్షణ దిక్కు లేదని ప్రజలకు ఎలాంటి రక్షణ అందుతుందో వైఎస్ అవినాష్ రెడ్డి ఎపిసోడ్ చక్కటి ఉదాహరణ అన్నారు. సిబిఐ అధికారులు కర్నూల్ లో హడావిడి చేసి జిల్లా ఎస్పీ గెస్ట్ హౌస్ కు పరిమితం కావడం అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా కనెక్షన్లలో సిబిఐ పనిచేస్తుందని ఎప్పటి నుంచో సిపిఐ చెబుతుందని, మాజీ ఎంపీ వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో విచారణ ఎదుర్కొంటున్న వైయస్ అవినాష్ రెడ్డి విషయంలో ప్రత్యేకంగా చూస్తున్నామన్నారు. దేశంలో రాజకీయ ప్రత్యర్థులపై సిబిఐ దాడులు చేయడం, అధికార పార్టీకి కొమ్ము కాస్తూ విశ్వనీయతను కోల్పోతుందన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి ని చంపిన ముద్దాయిలేరో తెలుసుకునేందుకు నాలుగు సంవత్సరాలుగా దర్యాప్తు చేస్తూనే ఉందని, ఆయనను చంపిన ముద్దాయిలు ఎవరో కడప పులివెందులలో స్కూల్ పిల్లలు టీ కొట్టు అమ్ముకునే వారిని ఎవరిని అడిగినా చెప్తారని అన్నారు. గిరిజన మహిళ ద్రౌపతి ముర్మ్ ను రాష్ట్రపతిగా చేశామని చెబుతున్న నరేంద్ర మోడీ రాజ్యాంగ నేతగా ఉన్న రాష్ట్రపతిని పార్లమెంటు భవనం ప్రారంభస్థం చేయకుండా అడ్డుకొని అవమానిస్తున్నారు. రాష్ట్రపతి గౌరవాన్ని కాపాడుకునేందుకే దేశంలోని 21 పార్టీలు పార్లమెంటు నూతన భవన ప్రారంభత్సవ కార్యక్రమాన్ని బైకాట్ చేశాయన్నారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలిఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్యగత ఏడాది అక్టోబర్ ఈ ఏప్రిల్ లో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తి మిరప పొగాకు మొక్కజొన్న సాగుచేసిన రైతులు వివరంగా నష్టం నష్టపోయారని వారందరికీ పరిహారం అందించాలన్నారు. రైతులు ఏ సీజన్లో పంట నష్టపోతే అదే సీజన్లోనే పరిహారం అందించాలన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఆసరాగా ఉండడం లేదని కనీసం వాటిలో విత్తనం కూడా దొరకడం లేదన్నారు. మార్కెట్లో విచ్చలవిడిగా వస్తున్న నకిలీ విత్తనాలను అరికట్టాలని రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ చేసి పంట రుణాలు ఇవ్వాలన్నారు. కౌ వులు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి భూ యజమానితో సంబంధం లేకుండా పంట రుణాలు ఇవ్వాలన్నారు బ్యాంకుల్లో పాత అప్పులు చూపించి రైతులకు కొత్త అప్పులు ఇవ్వడం లేదని, ఆపుతో నిమిత్తం లేకుండా రైతులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. విత్తనాలను 90 శాతం సబ్సిడీతో రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇవ్వాలన్నారు. రైతు సమస్యలపై చర్చించేందుకు జూన్ 13 14 15 తేదీల్లో నరసరావుపేటలో రాష్ట్రస్థాయి వర్క్ షాపు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే జగన్నాథం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ మునియప్ప నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి లో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు చేస్తూ మరణించిన గాయపడిన వారి కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి: కె.వి నారాయణ డిమాండ్

గూడూరు, మే 26విభారె న్యూస్ : కర్నూలు జిల్లా గూడూరు మండలం గుడిపాడు గ్రామంలో తెలుగు మద్దమ్మ అనే మహిళ సోమవారం రోజు ఉపాధి హామీ పనులకు వెళ్లి వడదెబ్బ తగిలి సొమ్మసిల్లి పడిపోయింది, హుటాహుటిన ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు కోలుకోలేక రాత్రికి మృతి చెందింది మృతి చెందిన మద్దమ్మ కుటుంబానికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ డిమాండ్ చేశారు. ఈరోజు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి అమర్నాథ్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, వ్యవసాయ కూలీలు పనిచేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేకపోవడం, టెన్త్ లో మెడికల్ కిట్ లో వంటివి ఏర్పాటు చేయకపోవడం ఓఆర్ఎస్ లాంటి ప్యాకెట్లు కూడా సరఫరా చేయకపోవడం వల్ల ఇలాంటి అవనృతులు జరుగుతున్నాయని వారు అన్నారు కనుక పని ప్రదేశంలో సొమ్మసిల్లి పడిపోయి వైద్యశాలలో చేరి కోలుకోలేక మరణించిన మద్దమ్మ కు ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు.అలాగే గత నెల 18వ తేదీ పెద్దకడబూరు మండలం చిన్న తుంబలం గ్రామానికి చెందిన దళిత ఈశ్వరమ్మ పని ప్రదేశంలో కిందపడి చేయి విరిగిపోయింది ఆమె కుడిచేయి విరిగిపోవడంతో ఏ పని చేసుకోలేని పరిస్థితిలో ఉంది అలాంటి ఈశ్వరమ్మ కుటుంబం పని చేసుకో లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉంది అందుకే ఈశ్వరమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, సోమవారం నాడు ప్రజా దర్బార్ లో జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తెచ్చాము ఇప్పుడు మీ దృష్టికి తెస్తున్నాము కనుక మీరు వారి కుటుంబానికి ఆర్థికంగా న్యాయం చేయాలని డ్వామా పిడి గారినీ వారు కోరడం జరిగింది,డ్వామా పిడి గారు స్పందిస్తూ చనిపోయిన మద్దమ్మ కుటుంబానికి, గాయపడిన ఈశ్వరమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని తప్పకుండా అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది, వినతిపత్రం సమర్పించిన వారిలో సీఐటీయూ కర్నూలు మండల అధ్యక్షుడు పి పి ఉషనయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర ఉన్నారు.కె వి నారాయణజిల్లా ప్రధాన కార్యదర్శి.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం.

## ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల కనీస కాలపరిమితిని సవరించాలి----- ఎస్ టీయు,




నంద్యాలనంద్యాల మా ప్రతినిధి మే 26 విభారె న్యూస్ :-ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల కనీస కాలపరిమితిని సవరించాలని ఎస్ టియు, నంద్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్టియు నంద్యాల జిల్లా కార్యాలయం నందు జరిగిన సమావేశంలో ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ ఉపాధ్యాయ బదిలీలపై పలు సమస్యలను ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నందు పనిచేయుచున్న ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 33 ప్రకారం బదిలీకి కనీసం రెండు సంవత్సరాల కాలపరిమితిని విధించడం సబబు కాదన్నారు. ఒకవైపు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు 47 జీవో ప్రకారం జీరో సర్వీసును అమలు చేస్తూ మరొక వైపు ట్రైబల్ వెల్ఫేరు ఉపాధ్యాయులకు మాత్రం రెండు సంవత్సరాల కాల పరిమితిని విధించడం ప్రభుత్వం యొక్క ద్వంద్వనీతికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్ర కుమార్, గంగుల శ్రీనివాసరెడ్డి,ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ గురునాథ్, మండల బాధ్యులు రంగస్వామి, సీనియర్ నాయకులు నరసింహారావు, వర కుమార్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం సందర్భంగా శ్రీ సుంకులమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు.



ఎమ్మిగనూరు మే 26 విభారె న్యూస్.పట్టణంలోని మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ సుంకులమ్మ అవ్వకు శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు నాగరాజు దంపతులు ప్రాతః కాలంలోనే అమ్మవారికి అభిషేకం, అర్చన, పూల అలంకరణ, నిమ్మకాయల దండ తో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం సమర్పించి తమ యొక్క మొక్కులను తీర్చుకుని అమ్మవారి యొక్క కృపకు పాత్రులయ్యారు.

## బాలరత్న, యువరత్న ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన సరయు, ఒలివియా రత్న



నంద్యాల మా ప్రతినిధి మే 26 విభారె న్యూస్ :-కళారాధన సాంస్కృతిక సంస్థ ప్రతి ఏటా నిర్వహించే లలిత కళల వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవంలో భాగంగా రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రముఖ విద్యావేత్త గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభ పురస్కారాలను అందజేస్తున్నారు.శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని పి. సరయు బహుముఖ ప్రజ్ఞకు గుర్తింపుగా బాలరత్న ప్రతిభా పురస్కారం, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని జి.జాజి ఒలివియా రత్న పదవ తరగతిలో 595 మార్కులతో రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో, నంద్యాల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడమే కాకుండా గత కొన్ని సంవత్సరాలుగా కళారాధన ప్రతి ఏటా నిర్వహించే సాంస్కృతిక పోటీలలో వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ క్విజ్,చిత్రలేఖనం విభాగాలలో అనేక బహుమతులు సాధించిన విశిష్ట ప్రతిభను గుర్తించి యువరత్న ప్రతిభా పురస్కారం ఇవ్వాలని అవార్డ్స్ కమిటీ నిర్ణయించిందని కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు ,ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రకటించారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, పట్టణ ప్రముఖుల సమక్షంలో ఈ పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించడం జరుగుతుందని తెలిపారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190